నవగీత నాట్యం

జె. బాపురెడ్డి

జూబిలీ పబ్లికేషన్స్
హైదరాబాద్

NAVAGEETA NATYAM

by

Dr. J. Bapu Reddy

First Edition : 2003

Price : Rs. 100/-
US $ 10

Published By
Jubilee Publications
Plot No. 10, Road No. 5,
Jubilee Hills
Hyderabad - 500 033 A.P. - INDIA

Copies Available at :
Vishalandhra Publishers
4-1-435, Bank Street, Vignan Bhavan
Hyderabad and Branches

Navodaya Book House
Opp. Arya Samaj Mandir
Kachiguda, Hyderabad - 500 027.

Cover Photo :
Baby Deekshita performing Dance at the feet of Lord Krishna

Designed & Printed at :
Vipla Computer Services
(Designers & Multi Colour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044.
Phone : 2767 6910

Dedicated to Baby Deekshita, daughter of Smt. P. Madhavi and Sri P. Ramesh of Warangal in admiration of her excellence in Kuchipudi Dance at the age 6 years plus.

నవగీత నాట్యం

జి. బాపురెడ్డి

జూబిలీ పబ్లికేషన్స్
హైదరాబాద్

NAVAGEETA NATYAM

By

Dr. J. Babu Reddy

First Edition : 2003

Price : Rs. 100/-
US $ 10

Published By
Jubilee Publications
Plot No. 17, Road No. 5,
Jubilee Hills
Hyderabad - 500 033 A.P. - INDIA

Copies Available at :
Vishalandhra Publishers
4-1-435, Bank Street, Vignan Bhavan
Hyderabad and Branches

Navodaya Book House
Opp. Arya Samaj Mandir
Kachiguda, Hyderabad - 500 027.

Cover Photo :
Baby Deekshita performing Dance at the feet of Lord Krishna

Designed & Printed at :
Vipla Computer Services
(Designers & Multi Colour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044.
Phone : 2767 6910

Dedicated to Baby Deekshita, daughter of Smt. P. Madhavi and Sri P. Ramesh of Warangal in admiration of her excellence in Kuchipudi Dance at the age 6 years plus.



కృతి స్వీకర్త

ఆరేళ్ళ చిరుతప్రాయంలోనే

అఖిలభారత నాట్య పోటీలలో అత్యుత్తమ బహుమతి నార్జించిన

ఆశీపూర్వకంగా ఈ 'నవగీత నాట్యం' అంకితం

[illegible]

తల్లిదండ్రులు - శ్రీమతి పి. మాధవి, శ్రీ పి. రమేష్

మాతామహులు - శ్రీమతి ఉపేంద్ర, శ్రీ ఎస్. కొమురయ్య

పితామహులు - శ్రీ కనకయ్య (పైన ఎడమవైపు)

గురువర్యులు - శ్రీ సుధీర్ రావు (పైన కుడివైపు)

పెద్దమ్మ - జి. సునీత U.K (క్రింద ఎడమవైపు)

అన్నయ్య - రాజేష్ (క్రింద కుడివైపు)

తొలి ప్రతి స్వీకర్త

పరిపాలనాదక్షుడు, సహకారరంగంలో అతిరథుడు

[illegible]

దీక్షా దక్షతల దీక్షితకు

అక్షరాభిషేకం

సంగీత నాట్య అంకితం

ఆకాంక్ష, నటన ధ్యేయం
అలరించిన అభినేత్రి !
[illegible], సంసారాలు
సమన్వయించిన సుమిత్రి !

పుట్టిన నాడే పెద్దలు నీకు
పెట్టిన పేరు దీక్షిత
ఆట బొమ్మలకే ఆటబొమ్మై
చూపినావు నీ దక్షత !

తప్పటడుగుల బాల్యమే నీకు
చెప్పెను పద విన్యాసం
చిగురు కాళ్ళకే గజ్జె కట్టె. నీ
నాట్య కళా ఆవేశం !

పుట్టగానె శ్రీకారము చదువుకు
పెట్టె దీవెనలు పుస్తక పాణి
పెట్టగానె వేదికపై అడుగు
జైకొట్టెను సత్కళా భవాని !

నృత్తం, నృత్యం
నాట్యం, లాస్యం
అంగాభినయ ఉపాంగాభినయ
ప్రత్యంగాభినయ ప్రదర్శనం
నీ కళాప్రతిభకే నిదర్శనం

కవులు, పండితులు,
కళాకారులు
గురువులు - సాహిత్యాచార్యులు
సత్కారాలు, పురస్కారములు
లభించిన, నీ
దీక్షను చూసి
దీవించుచు కొనియాడిరి !

నీ తల్లిదండ్రులు, నీ పితామహులు
అత్త బంధువులు మాతామహులు
నీ కలనే ఫలించగ చేయుటకై
నీ ప్రజ్ఞ విజయములు చూసి.

ఆనాడు గీతం మెచ్చిన
అప్పుడు దీక్ష దక్షతలకు
అతి ప్రీతితో అంకిత మిచ్చితి
నా "గ.సీ.త సాహిత్యం"
నీ విద్యాంకిత దీక్షకం

నీ మనుమల్లో పుట్టిన పట్టిని
సాహిత్యమయం కళాభక్తి
కొనసాగించిన గుర్తు మాసిన
నీ పరిశుభ్రత పొందితివి.

కళారాధన చిల్లర లేని
అనారోగ్యము సోకుట లేని
నీ సాధ్యమౌ సేవలములు
ఆతిథ్యాలలో ప్రచురించుము
సంతోషం సంతోషం చేసిన శుభాకాంక్షలు.

A WORD ABOUT BABY DEEKSHITA

Born at Karimnagar on 8th November, 1995 the ancient capital of Shathavahana Dynasty and brought up at Warangal the citidal of the mighty Kakatiya Dynasty. Is a student of 2nd standard in Warangal Public School, Hanamkonda. Since her infancy she displayed aptitude for the classical dance with the encouragement of parents. Her relentless efforts and blessings of her guru Sri B. Sudheer Rao, Warangal transformed her into a brilliant child artist.

She has started dance when she was hardly 4 year plus. First performance given at Thyagaraju Uthasavalu at Vemulawada, Karimnagar Dist. On 9th January, 2001 and later in Shathavahana Uthasavalu at Karimnagar in January, 2002. Once she performed in Thyagaraja Uthasavalu in February, 2002 at Vemulawada, Karimnagar Dist. So far she has given 50 performances and received appreciation and encomiums from the stalwarts and dance critics.

Her lissome grace of flowing movement, her mysterious sensitivity for rhythmic precision and her aesthetic elegance of sculpturesque posture are all inspired by a measure of natural impulse which is not common even in the highest class of dance. She has thrilled the spectator by her performance with incredible elegance of grace several items of Kuchipudi dance, such as Ganapathi Kautham, Shiva Kautham, Attana Jatiswaram, Shiva Sthuthi, Krishna Shabdam, Devi stuthi, Neelamegha Shereera, Jem jem thanana (Balamurali Keerthana), Jaya jaya swamy, Ramayana shadham, Ramayana shadham, Prahlada shabdam, Adigo Alladigo (Annamacharya Keerthana), Nanda nandana gopala tharangam, Pushpanjali.

We hope that the blessings she now received from an eminent scholar poet Dr. J. Bapu Reddy with dedication of this book will go a long way to help her scale the highest peaks of excellence.

- Publishers

ఆత్మీయరాగం

ఈ "[illegible]నాట్యం" నా గేయ కవితా రచనలో మరొక మజిలీగా నా ప్రస్థానం. సాహిత్యానికి ఇదే పాటకు కూడా ఇతోధికంగా ఆదరణ లభిస్తున్న రోజులు. వచన కవిత కంటే పద్య, గేయ కవితా ప్రక్రియలు ప్రజలకు దగ్గరవుతుండడం మనం గమనిస్తున్న సత్యమే. అయితే ఏ ప్రక్రియమైనా సజీవంగా, శాశ్వతంగా నిలబడాలంటే ఆ ప్రక్రియలో జరుగుతున్న కవితా సృష్టి యొక్క నాణ్యత, ప్రయోగాత్మకత, ప్రయోజనాత్మకత మీద ఆధారపడి ఉంటుంది. అన్ని ప్రక్రియలో అంతో ఇంతో అభినివేశం ఉన్న నాకు ప్రక్రియా పక్షపాతంలేదు - కవితా పక్షపాతం ఉంది. అన్ని సాహిత్య ప్రక్రియల్లో నాణ్యతకు. ప్రయోగాత్మకతకు, భావుకతకు, ప్రామాణికతకు, సామాజిక ప్రయోజనాత్మకతకు పెద్ద పీట వేసినప్పుడే మన ఆధునిక తెలుగు సాహిత్యం మరో వెయ్యేళ్లు పాటు తన ఉనికిని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకో గలుగుతుంది అని నేను విశ్వసిస్తున్నాను. ఈ స్ఫూర్తితో నేను చేస్తున్న సాహిత్య సేవలో ఈ "[illegible] నాట్యం" అపూర్వమైంది. అందుకే ఈ కృతిని అద్భుతమైన నాట్యకౌశలాన్ని ప్రదర్శిస్తున్న బాలనర్తకి చిరంజీవి వేద దీక్షితకు ఆశీః పూర్వకంగా అంకితం చేస్తున్నాను.

వేద దీక్షిత కాకతీయ సామ్రాజ్యపు రాజధాని అయిన ఓరుగల్లులో పుట్టిన బిడ్డ. పోతన మహాకవి పరమ పవిత్ర భాగవత రచన చేసిన గడ్డ ఇది. నేను వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పోతన పంచశతి ఉత్సవాలు జరిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషించినందుకు గర్విస్తున్నాను. ఈ కావ్యాన్ని ఆ చారిత్రాత్మక కళాత్మక క్షేత్రంలో ఉదయించిన కళామయి చిరంజీవి దీక్షితకు అంకితం చేస్తున్నందుకు కూడా నేను ఎంతో సంతృప్తి చెందుతున్నాను. దీక్షిత యొక్క దీక్షా దక్షతలను ప్రశంసిస్తూ నిరంతరం ప్రోత్సహిస్తున్న ఓరుగల్లు కళా ప్రియులను సాహిత్యాభిమానులను జిల్లా ప్రముఖులను ముఖ్యంగా ఈ జిల్లాకు చెందిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ కడియం శ్రీహరిగారిని, జిల్లా కలెక్టర్ శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి, ఐఏఎస్, పురప్రముఖులు

పోతన విద్యాపీఠం ప్రధాన కార్యదర్శి శ్రీ జి.యస్. మాధవ్ రావు, వర్ధన్నపేట ఎమ్.ఎల్.ఎ., ప్రభుత్వ విప్ అయిన శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎడవెల్లి బసవారెడ్డి, హనుమకొండ ఎమ్.ఎల్.ఎ., శ్రీ యం. ధర్మారావు, శ్రీ టి. రాజేశ్వర్ రావు, మేయర్, మున్సిపల్ కార్పోరేషన్, వరంగల్ మరియు శ్రీ సత్యనారాయణరెడ్డి, వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి వంటి శ్రేయోభిలాషుల్ని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. దీక్షిత విద్యాభ్యాస విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న వరంగల్ పబ్లిక్ స్కూల్ అధ్యక్ష, కార్యదర్శులైన శ్రీ వడితల రాజేశ్వరరావు, కెప్టన్ లక్ష్మీకాంతరావు మరియు ఆ పాఠశాల నిర్వాహకులందరికి శుభాకాంక్షలు అందిస్తున్నాను.

కళాపోషకులందరి ఆశ్సీసులతో బేబి దీక్షిత మున్ముందు, నాట్యకళా నైపుణ్యంలో ఉన్నతోన్నత శిఖరాలు, అధిరోహించాలని, కూచిపూడి, భరతనాట్యం వంటి భారతీయ నాట్య విద్యలను ప్రపంచీకరించడంలో తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. చిరంజీవి దీక్షిత కన్న తలిదండ్రులను, పితామహులను, మాతా మహులను, ఆమెకు చేయూతనిస్తున్న బంధువు లందరినీ అభినందిస్తున్నాను. పాఠకులు, నన్నూ, కృతి స్వీకర్తను, ప్రచురణకర్తలను ఆదరించి ఆశీర్వదించాలని అకాంక్షిస్తున్నాను.

ఇంతకు పూర్వము కూడా ప్రతిభాపక్షపాతినైన నేను వయస్సుతో నిమిత్తం లేకుండా అమెరికాలో పుట్టిన తెలుగు బిడ్డడు, నా ఆప్త మిత్రులు శ్రీ పి.ఆర్. కృష్ణారెడ్డి మనుమడు, బాలమేధావి చిరంజీవి రోహన్ కు నా "ఆటపాటలు'' అనే గేయ సంపుటిని అంకితం చేశాను. ఆ పుస్తకాన్ని అట్లాంటాలో జరిగిన ఆటా మహాసభల్లో అవిష్కరించిన పూర్వ ప్రధానమంత్రి పూజ్యులు డా॥ పి.వి. నరసింహారావు గారు అనందభరితులై ఆ బాలున్ని ఆశీర్వదించారు.

ఈ గ్రంథ ముద్రణకు సహకరించిన దీక్షిత కుటుంబ పెద్దలకు, ముఖ్యంగా శ్రీ ఎన్. కొమరయ్యగారికి, ముచ్చటగా ముద్రించిన విష్ణ కంప్యూటర్ సర్వీసెస్ వారికి నా కృతజ్ఞతాంజలి.

- జె. బాపురెడ్డి

ఇందులో . . .

నవ గీత నాట్యం 1
కాలం వెంట కవిత 2
ఎగసిపోయే హృదయం 3
అదీ - ఇదీ 4
బంగారు పత్రాలు 5
కోకిల పాటలు 6
నవ క్రాంతి సంక్రాంతి ! 7
అమృత గళం 8
పరస్పరం 9
పాలమూరు పనివాళ్ళు 10
మార్పు గీతం 11
శివశక్తి 12
కన్నీటి యమున 13
నా రమ - నా ఉమ 14
మైత్రి గీతం 15
కాళరాత్రి 16
త్యాగధుని 17
అందాల ఆవేదన 18
ప్రణయ హేల 19
నింగి పిలుపు 20
రాగ మురళి 21
మనుజాయణం 22
చైతన్య రథం 23
లోకమే నాకం 24
ఆశల భాష 25
శుభోదయం 26
గుండె మీద గుడులు 27
సమతా మందిరం 28
తెలుగు వెలుగులు 29
విమానపు ఎదలో 30

[illegible] 31
[illegible] 32
[illegible] 33
[illegible] 34
[illegible] 35
[illegible] 36
[illegible] 37
[illegible] 38
[illegible] 39
[illegible] 40
[illegible] 41
[illegible] 42
[illegible] 43
[illegible] 44
[illegible] ! 45
[illegible] 46
[illegible] 47
[illegible] 48
ఇంద్ర జాలం 49
తెలుగు విశ్వరూపం 50
జన్మ భూమి 51
[illegible] 52
రసధుని కవిత 53
తెలుగు తేజోదయం 54
ఉగాది 55
గగనవిహారి 56
గురజాడ 57
విదేశాలలో స్వదేశం 58
స్త్రీ శక్తి 59
శ్రమ శక్తికి నమామి ! 60
భారత వైభవం 61
గాంధీ చిత్రం 62

పసి పీతాంబరాలు 63
భారతీయ విద్యాభ్యసనం 64
ప్రజల పాట 65
చెట్టు మహిమ 66
భారత దర్శనం 67
రమ్యమైన రహస్యాలు 68
రసావేశం 69
పెదవి విప్పి 70
నీ మాటను కనవలెనే 71
కేళీవిన్యాసం 72
ప్రణేతా ! విజేతా ! 73
పరువు యోగం 74
నివేదన 75
వేణుగాత్రి 76
అందమే ఆనందం 77
పల్లె తీపి 78
సారంగపాణి 79
పల్లవి లేని పాట 80
ఎందుకు ప్రేమింతు 81
చిత్రము - పత్రము 82
సమైక్యతా రాగం 83
మంజీర నాదం 84
రసరాగాలు 85
ప్రగతి పాట 86
కుల నిర్మూలనం 87
సంగీత సాహిత్యం 88
రాజీవ నేత్రి 89
ధర్మభూమి 90
శివకోకిల 91
సంక్రాంతి జయంతి 92
అనుబంధాలు 93

వేణుగానం ... 94
తెలుగు తల్లికి నోబెల్ బహుమతి ... 95
వలపు పిలుపు ... 96
పేద గడ్డ పిచ్చయ్యలు ... 97
పూజనీయులు ... 98
ఓటు హక్కు ... 99
పిష్లానుభూతి ... 100
ఇహ పర సుందరి ... 101
పిష్టు - నేను ... 102
కళా విలాసిని ... 103
జాతి పిత ... 104
సమతా వాణి ! ... 105
ప్రాప్తులైన ప్రాప్తులు ... 106
సహన సంస్కృతి ... 107
బాలల దేశం ... 108
కోరికల కోకిలలు ... 109
గోవిందునికి విందు ... 110
దేశ భక్తి ... 111
చంద్ర జాలం ... 112
తెలుగు వీణలు ... 113
నాట్య సుందరీ ! ... 114
సుషమ కుసుమవనిలో ... 115
నెదరులాండులో ... 116
అనుబంధాలు ... 117
ధర్మ మర్మం ... 118
స్వేచ్ఛాగానం ... 119
సమతా సంస్కృతి ... 120

నవ గీత నాట్యం

నవ్య పద నర్తనం
నా భావ కీర్తనం
నవ్య పద కీర్తనం
నా భావ నర్తనం –

గుండె తెరల వెనుక
పాడుకొను నా పాట
నయన వేదికలపై
ఆడుకొను నా పాట –
నవ్య పద నర్తనం . . .

లోక వృత్తము చుట్టు
నా గేయ నృత్యాలు
నవ రసాభినయాలు
నా భావ నాట్యాలు
నవ్య పదనర్తనం . . .

సప్తస్వర వేది
నా శిల్ప నర్తకి
రాగ తాళ వినోది
నా శైలి శైలూషి
నవ్య పదనర్తనం . . .

సాత్త్విక గుణోపేత
నా లలిత గీతిక
సత్య సాత్రాజితి
నా శబ్ద దీక్షిత !
నవ్య పద నర్తనం – నా భావ కీర్తనం

కాలం వెంట కవిత

నా కవితలు నవ్వుతాయ
నవ్విస్తాయి
నా కవితలు ఏడుస్తూ
ఏడ్పిస్తాయి -

మేఘంలా గర్జిస్తూ
మెరుపుల్లా మెరుస్తాయి
నింగిలోన విహరిస్తూ
నేలకు దిగి వస్తాయి
మట్టిలోన పులకిస్తూ
మహాంబుధులు చేరుతాయి -

కొండల్లో కోనల్లో విహరిస్తాయి
ప్రజలగోడు పాలకులకు వినిపిస్తాయి
మరువరాని సత్యాలు దర్శిస్తాయి -

ఏదో శోధించాలని
ఏదో బోధించాలని
ఆరాటం - ఉబలాటం
అజ్ఞానంతో నిత్యం అంతులేని పోరాటం -

ప్రశ్నలేవో వేసుకుంటూ
జవాబులు వ్రాసుకుంటూ
గెలుపు - ఓటములు లేని
బ్రతుకు ఆట ఆడుకుంటూ జీవిస్తాయి
కాలానికి ప్రగతి దారి చూపిస్తాయి -

ఎగసిపోయే హృదయం

ఎగసిపోయే నా హృదయమా!
ఎంతదూరం పోదువే
ఈ దిగంతాలన్నీ దాటి
ఏ జగాలకు పోదువే !

ఈ వసంతకుమారి నవ్వులు
ఇంతలోనె ఆరుననియా
ఏడురంగుల ఇంద్రచాపం
ఎంతసేపో నిలువదనియా....

ఆ సుమము చిలికించు గంధము
ఈ సుమము వెలిగించు అందము
కలిసి వెలిగే పూలకోసం
కలయజూచి నిరాశజెంది....

బ్రతుకుబాధ సహించలేవు
మరణమును ప్రేమించలేవు
నేలపై కాలూనలేవు
నింగిశిఖరము చేరలేవు....

నిన్ను వలచిన దాని నొల్లవు
నీవు కోరినదేమొ దొరకదు
వెలుగుచీకటి కలిసి తిరిగే
వింతలోకపు టంతుతెలియదు....

నీవు కలగన్నట్టి లోకం
నిజంగానే చేరగలవో !
ఇన్ని ఊహలలో తపించి
ఎండమావుల మీరగలవో !

అదీ - ఇదీ

ఏది మార్గము నాది ?
ఏది మార్గమునాది ?
యోగ ప్రయోగ సంయోగ
మార్గము నాది -

ఏమి జ్ఞానం నాది
ఏమి జ్ఞానం నాది
ఆత్మ జ్ఞానోర్జిత పదార్థ జ్ఞానం నాది
అజ్ఞాన జనిత జిజ్ఞాస జ్ఞానం నాది -

ఏమిటి ప్రకృతి నాది ?
ఏమిటి ప్రకృతి నాది ?
అంతర్ బహిః ప్రకృతి అద్వైతమే నాది
అచిరచిరా, చరాచర సమాకృతి నాది

ఏది సత్యము నాకు
ఏది స్వప్నము నాకు
సత్య స్వప్నాల సాహిత్య సత్యము నాది
ఆనందతత్వాధిపత్య సత్యము నాది.

ఏది ఆదియొ నాకు !
ఏది అంతమొ నాకు ?
ఆది అంతములేని దొ అనంతము నాకు
దేశాకాలాతీత అంతరిక్షము నాకు !

బంగారు పత్రాలు

బంగారు పత్రాలమీద
భావాలెవో వ్రాసి వ్రాసి
పంపించు చిరుగాలితో చెలునికై
పరువాల చెట్టుకొమ్మ
ముకిపాల ముద్దుగుమ్మ -

పత్రమేమో
శిశిర గాత్రమైపోవునని
చిరుగాలి
పెనుగాలిలో కలిసి పోవునని
తెలియదో తరుబాలకు. అర్థమే
తెలియదో భావాలకు !

ఎన్నెన్ని పత్రాలు
ఈ నేల రాలెనో
ఎన్నెన్ని భావాలు
ఈ గాలి కలిసెనో
అందుకే ఈ నేల బృందావనం
అందుకే ఈ గాలి అతి సురభిళం !

కొమ్మ కొమ్మకు ఎన్ని
కోరికల పత్రాలో
తెమ్మెర ఎదకు ఎన్ని
తీపి గాథల బరువో
బ్రతుకు పత్రాలలో భావాలకై వెదుకు
వెర్రి ప్రియు డెన్నెన్ని వెత లనుభవించునో!

కోకిల పాటలు

కోకిల పాటలు వినే
కోరిక లేదు
తారల ఆటలు కనే
తీరిక లేదు -

ప్రగతి నోట మనిషి గెలుపు
పాట వినాలి
బడుగుబ్రతుకులందు, సిరుల
బాట కనాలి -

తరులమీద విరుల జూచి
మురియజాలను
శ్రమజీవుల కనుల తనివి
సరులు కనాలి -

సైకతాల విహారాల
శాంతి కలుగదు
సమసమాజ జీవితాల
సౌరు కనాలి -

తలిరు గాడుపుల నా మది
పులకరించదు
సకల జనుల సుఖ తరంగ
శ్రుతులు వినాలి -

నవ క్రాంతి సంక్రాంతి !

ఏమి సంక్రాంతి !
ఇదెంతటి
హేమవిక్రాంతి !
ఏటి కాలువ నీటి ముగ్గులు
ఓజభూముల ఎవరు వేసిరి
మావిగున్నల మోములకు
మంచిగంధం ఎవరు పూసిరి ! !

నింగి ముంగిట గంగిరెద్దై
ఆడినవి రాకెట్టులు
అంతరిక్షములోన విరిసెను
అనుపమోపగ్రహములు
ఏమి పర్వమిది
భారతి కెంత గర్వ మిది ! !

కడలి ఒడలిని తైల ధారల
కడిగి దీపం ఎవరు పట్టిరి
పంట కుప్పలు ఫ్యాక్టరీలు
గొబ్బిళులుగా ఎవరు పెట్టిరి
ఏ విలాస మిది
ఎవ్వరి విజయహాస మిది –

మురికివాడల ఇరుకుసందుల
గరికపూల బ్రతుకు బాలలు
పెద్దలోగిలి పెరటితోటలు
ముద్దబంతుల ముద్దుబాలలు
కలిసి సమతా భాగ్య కమలపు
కనుల వెలిగేరా
చీకటి
తెరలు తొలిగేనా!

అమృత గళం

అబ్బా, ఎన్నాళ్ళకు నీ
అమృత గళము వినసాయె !
కోటిరాగ వీణ లోకే
మాటు మీటి నటులాయె !

హృదయమున్న నేమి, దాని
కదిలించు సమీరమేది?
కన్నులున్న నేమి, వాని
కరగించెడి దృశ్య మేది?

నీవు నిజంగానే నను
నిదుర నుండి లేపావు
కాదు, నిదురలేని దివ్య
కాంతి పథము చూపావు.

నీ చెలిమి వసంతంలో
లేవు శిశిరఘాతాలు
నీ లీలానందంలో
లేవు జరా మరణాలు.

నీవు అనిర్వచనీయవు
కాని చిరస్మరణీయవు
నేను ఇంత వరకు జడుడ
కాని ఇపుడు కవీశ్వరుడ.

పరస్పరం

ధరణీధరము నీవురా
ధారాధరము నేనురా !

నాకు పీఠము నీవు
నీ కిరీటము నేను
నాకు పల్లవి నీవు
నీకు పాటను నేను -

నా మౌనభాష వీవు
నీ మనోభావ మేను
నా తపోరూప మీవు
నీ యశోదీప మేను -

నాసత్య శిల్ప మీవు
నీ స్వప్న చిత్ర మేను
నాసుకృతి పాణీ వీవు
నీ విజయవీణ నేను -

నా జీవితము నీవు
నీ జీవనము నేను
నా లోకపతి వీవు
నీ నాకరుతి నేను -
కలసి పాడుదాము మన కలలపాట
నీవు నేను ఒకరమై పోవుదాక!

పాలమూరు పనివాళ్లు

పనివాళ్లం మనివాళ్లం
పాలమూరు పనివాళ్లం
ప్రాజెక్టులు నిర్మించే
పాలమూరు పనివాళ్లం-

నాగార్జున సాగరాలు
నాంగల్లు బాక్రాలు
కట్టినట్టి నదుల కిండ్లు
కట్టినట్టి కార్మికులం -

పోచంపాడుకు జీవం
పోసినట్టి శ్రామికులం
సీలేరున విద్యుత్తులు
తీసినట్టి భగీరథులం -

నాడు రాజులకు కోటలు
నేడు బ్రతుకులకు బాటలు
నిర్మించిన పనివాళ్లం
ప్రగతికి పునాదిరాళ్లం -

పాలమూరులో పుట్టి
భరతఖండమెల్ల చుట్టి
కార్యదీక్షలో మెట్టి
కనుమూసే కూలీలం -

మార్పు గీతం

మనదేశం మారింది
మారిందీ
ప్రగతినౌక గమ్యం
దరి చేరింది - చేరిందీ -

బక్కరైతు కూలీలను
బంజరుభూములు వలచె
పేదవడిని సీమల్లో
పరిశ్రమలు ప్రభవించె -

శ్రీదేవికి ప్రియమయ్యెను
పేదవారి లోగిళ్ళు
వాగ్దేవికి నెలవయ్యెను
నోరులేని పల్లెటూళ్ళు -

కడలిలోన పడిపోయే
గతిమాలిన నదులన్నీ
ఆకొన్న పొలాలు చేరి
అమృతం పండిస్తున్నవి -

ప్రగతి ప్రణాళికలు వేసి
ప్రజలను పాలకులు చేసి
దేశలక్ష్మి ఇంటింటికి
దీపంగా వెలిగింది -

శివశక్తి

శ్రీ రాజరాజేశ్వరీ నమః
శ్రీ రాజరాజేశ్వరా నమః
ఆదిదంపతులై, అనాది దంపతులై
వేములవాడలో వెలసి యున్నారు !

గత పురాణాలు మీ
మహిమలను వర్ణించు
గత చరిత్రలు మీ
వరములను కీర్తించు
వర్తమానమున మా ఆర్తులను తీర్చండి !
భావజీవితగతుల భద్రముగనడపండి !

క్షేత్రాలు అన్ని మీ
శివశక్తి పీఠాలె
జీవులందరిలోన
శివభక్తి తత్వాలె
అజ్ఞాన తమిరాల ఆటకట్టించెడి
ఈశ్వరత మీరేను - శాశ్వతత మీరే -

నేటి భారతములో
మేటి రక్కసుల
దుర్మార్గములద్రుంచ
దోపిడీలు కడతేర్చ
వేలరూపాల దుర్గమ్మరావమ్మా
విశ్వకళ్యాణ లింగయ్య రావయ్యా !

కన్నీటి యమున

ఆస్తులెన్నో ఉన్నా
ఆభరణాలెన్నో ఉన్నా
నీ ప్రేమే లేకుంటే
నిరుపేదరాలినిరా!

చుట్టాలూ స్నేహితులూ
స్తోతలు ఎందరు ఉన్నా
నీ పొందే లేకుంటే
లోకము యమలోకమురా!

విద్యలెన్నో నేర్చినా
శక్తులెన్నో ఆర్జించిన
నీ చేతులలో కరగి
నీరవమై పోవనిదే
నాకు లేదు చేతనము

నా ఇల్లే వ్రేపల్లె
నా వేదన నడిరేయి
నా కన్నీరే యమునా
నదిరా! రారా ప్రియా!

నా రమ - నా ఉమ

దూరమైపోయింది
నా రమ
నన్ను
నటరాజు చేసిన నా ఉమ !

తనకు తానై వచ్చి
మనసంత దోచుకొని
ధీశాలినౌ నన్ను
దాసోహ మనిపించి
బలశాలినౌ నన్ను
బలహీనుడనిపించి
దూరమైపోయింది నా రమ.....

అన్ని సంపదలకు
శ్రీ కారమై తోచి
నా కోర్కె లన్నిటికి
ఆకారమై పూచి
నింగి నేలకు మధ్య
నిచ్చెనలు వేసి
దూరమైపోయింది నా రమ.....

వలపు గీతులు పాడి
అలసినది నా వాణి
నడిరేయి గుడిలోన
నర్తించి నర్తించి
సొమ్మసిలి పోయినది నా భావ గీర్వాణి !
దూరమైపోయింది . . . .

మైత్రి గీతం

ఇండియా అమెరికా రెండుదేశాలు
ప్రజలె పాలకులైన మంచిదేశాలు !

తూర్పు పడమరలందు
తోయధుల అండ
నాల్గు దిక్కుల కలుపునది ఒకే జండా
స్వేచ్ఛ సభ్యతలల్లుకున్నట్టి దండ
ఉభయదేశాలకు పోలికలు నిండ -

ప్రాచీన మొకటి - అర్వాచీన మొకటి
రెంటికిని ప్రీతి సమీచీన మేను
భిన్నత్వమును కలుపు ఏకత్వమేను
తీవ్రవాదమునణచు జవ సత్త్వమేను

తొలి సంజ ఇచ్చోట - మలి సంజ అచట
బొమ్మ బొరుసుల బోలు
భూ ఖండములివి
కాలచక్రము త్రిప్పు కాంతి ధారలివి !

అణుశక్తియైన - ఐ.టీ శక్తియైన
సమసమాజస్థాపనమునకే అంకితం
కావాలనే ప్రగతి భావాలయాలివి !

జాతి మతములకన్న
కట్టుబొట్టులకన్న
నీతీ నిజాయితీ - శాంతి సమతోన్నతి
మిన్నయని నమ్మేటి మేటి సంస్కృతులివి
వసుధభావి చరిత్ర వ్రాయు భాషలివి.

కాళరాత్రి

కాళరాత్రి నన్ను చూచి
కదలి కెవ్వుమన్నది
తన స్వేచ్ఛకు అడ్డుతగులు
తటము నేనె అనుకొన్నది !

చెలిమికోరి నే పోతే
చెలియలిక ట్టనుకొన్నది
అభయమీయ నే పోతే
అదరిబెదరి పోయినది !

ఆకాశము వంక జూచి
ఏకాంతములోన జడిసి
ఓ జలధీ, జలధీ! అని
హోరున పిలిచిన గానీ
కాళరాత్రి నన్ను జూచి
కదలి కెవ్వు మన్నది !

సింగేమొ నన్ను చూచి
పొంగి పారి పోతుంటే
కదలేమొ నన్ను చూచి
కలవరపడి పోతుంటే
ఏడారి కనిపించక
లోదారిని పోవుచుంటి !

త్యాగధుని

ప్రేమించుమను కన్నా
ప్రేమించుటయే మిన్న
భోగలాలసత కన్నా
త్యాగశీలతయె మిన్న !

ఇచ్చుకొనుటలోని కలిమి
పుచ్చుకొనుటలో లేదు
పుచ్చుకొన్నదైన తిరిగి
ఇచ్చు కొనుటయే చెలిమి !

తరు పెంపొంద్రి అది
ఆత్మార్పణ చేయు మల్లు
ఆకు, పూవు, పండు రాల్చి
ఆనందించును ప్రాను !

చిక్కని చీకటి గుడిలో
చుక్కలు దివ్వెలు పట్టును
శూన్యపువాకిటి ఒడిలో
సూర్యుడు పాఠాలుచెప్పు !

మనిషి కొరకు భూగోళం
మతి పోగొట్టుక తిరుగును
తన కోరిక తాను మనుట
మనుగడ కాదని తెలుపుచు !

అందాల ఆవేదన

కటికనేల నడచి నడచి
కందిన నా పాదాలు
ఎర్రగులాబీలై పోయెనురా –

ఈ యౌవన భారము
మోయలేక నా నడుము
తరిగి తరిగి కరగి పోయెకదరా –

చీకట్లను చించి చీల్చి
నీ కోసం వెదకి వెదకి
నా కన్నులు కాటుకలై పోయెనురా –

నిన్నే మదినిల్పి, చేయు
చున్న ప్రేమ తపసున–నా
జడలు మదమలంట పెరిగిపోయెనురా –

తాపముతో. నీవు రాని
కోపముతో కొరుకుకొన్న
నా పెదవులు కుంకుమపూలాయెనురా –

నా వలపులు నా తలపులు
నీ కొరకై వేచి వేచి
గుండె మీద గుదులు కట్టుకొన్నవిరా –

ఊహలతో ఊడి తూగి
ఉండలేక దొరలిన నా
తనువెల్లా వంపులు పడిపోయెనురా –

ప్రణయ హేల

నీ వొక గాండీవం
నేనో ఒక హంసరథం
నడిపించుము పేదవారి
క్షితికి పయనమ్ముగా —

నీవొక విప్లవ మేఘం
నేనో ఒక నిర్ఘాతం
కురిపించుము మహావార
ఘోరతమము కూలగా
నీవొక గాండీవం . . . .

నీ వొక మధుమాసం
నేనొ ఒక మార్దు పికం
శ్రుతి చేయుము నవజీవన
రుతి లాస్యము చేయగా
నీవొక గాండీవం . . . .

నీ వొక భావార్ణవం
నేనొ ఆశానౌకను
నడిపించుము ప్రణయ తీర
నందన నగరాలకు
నీవొక గాండీవం . . . .

నింగి పిలుపు

నీలాల అందాలనింగి
నేలంత ఆవరించింది
జడ చేతనముల పిలిచింది
పలు అనుభవాలు పంచింది -

గాలి రెక్కలు తొడిగి
రంగురంగులు పొదిగి
పక్షుల నొయారంగా
పైకెగసి రమ్మంది
నీలాల అందాలనింగి . . . .

రాచకీవిని మించు
రూపురేఖలు దిద్ది
కొండలకు హిమకిరీటాలు తొడిగించి
దిక్చక్ర పీఠాలపైన నింపింది -

చెలరేగి సెలయేళ్లు
అడ్డిన దారులను
వంతెనలుగా మార్చి
దాటించి వేసింది
వాగులను - బాటలను
వైరములు లేక
సాగిపొమ్మంది -
తమతమ గమ్యాలు
చేరుకొమ్మంది -

రాగ మురళి

నీ కన్నులగిన్నెలలో
నే నమృతం త్రాగి త్రాగి
అని మిషుడను అయిపోతిని
అనఘుడనై పోయితిని -

ఆ చీకటి కొండలలో
అవతరించి మోహినివై
నా బాధల భస్మాసురు
నాశన మొనరించావు -

విజయము నీ పదము లంటి
వెంట రాగ నీడ వోలె
చిదమల ఆనంద గిరి
శిఖరము నను చేర్చావు!

నీ దరహాస ప్రభల
నా బ్రతుకే రాగ మురళి
నీ సుందరతా బృందను
నా డెందము గోవిందము!

మనుజాయణం

రామాయణమునకు బదులు
వ్రాసితిని మనుజాయణం !

వాల్మీకివలె నేను
వనవీధిలో పుట్టి
వేదనా వేదగిరి
వేములూరున మెట్టి
రామాయణమునకు బదులు
వ్రాసితిని మనుజాయణం.....

ఎవరో నన్నడిగిన
ఏకైక ప్రశ్నకు
బదులు చెప్పగ లేక
బాధ కవినై పోయి
రామాయణమునకు బదులు
వ్రాసితి మనుజాయణం....

మాయ వేషాలతో
మమతనే చెరబట్టి
మనిషియే రక్కసిగ
మారె నెందుల కని
రామాయణమునకు బదులు
వ్రాసితిని మనుజాయణం....

అధికారమున్నదని
అర్భకుల అబలలను
అడవిలో అగ్నిలో
పడద్రోసినందుకు
రామాయణమునకు బదులు
వ్రాసితిని మనుజాయణం

చైతన్య రథం

భూదేవి పిలిచింది
పేదోళ్ళను
శ్రీదేవి వలచింది
చేనోళ్ళను –

శ్రామికుల చెరబట్టి
దంపుకొని తిన్నట్టి
వెట్టిచాకిరి. చెదలు
పట్టిపోతున్నది !

అప్పు నిప్పంటిన
ఆకలిబ్రతుకుల్లో
అభ్యుదయము కురిసె
ఆనందము విరిసె !

పనిచేయు కూలీకె
ఫ్యాక్టరీ దాతలు
హలము పట్టేవాడె
పొలానికి యజమాని !

కొండ కోనల్లోన
క్రొత్తవెలుతురు పొడె
చేతనము నడిపించ
జాతి–రథమై సాగె !

లోకమే నాకం

మధుమాసం ఎదురొస్తే
ఏ కోకిల పాడకుండు!
ఆకాశం చెమరిస్తే
ఏ మయూరి ఆడకుండు!

మరుమల్లియ కవ్విస్తే
ఏ మధుపము ఊరకుండు
అరుణబాల హసియిస్తే
ఏ కుక్కుటి కూయకుండు!

చిరుగాలి చిటికేస్తే
ఏ పరువము దాగియుండు
సెలయేరే శ్రుతిచేస్తే
ఏ శిల ఎద కదలకుండు!

కొమ్మ, పండుచూపిస్తే
ఏ పక్షి మెదలకుండు
శశి, వెన్నెల కురిపిస్తే
ఏ చకోరి ఎగరకుండు!

కోరి కోరి నీవే, నా
గుండెలోన చొరబడితే
ఈ లోకమె నాకమని
ఎలా పాడకుండ గలను!

ఆశల భాష

ఏమున్నది ఈ భువిలో
నీవే లేకుంటే
ఏమున్నది నా బ్రతుకున
నీవే రాకుంటే -

మట్టికి ప్రాణం పోసే
మహీరుహము నీవు
శిలలకు గానం నేర్పే
జలధారవు నీవు -

చుక్కల కర్థం చెప్పును
చిక్కని నీ చూపులు
పూలకు తావులు అద్దును
ఊగే నీ ఊపిరులు -

సృష్టి రహస్యం చెప్పే
శృంగారము నీవు
మాయామర్మం విప్పే
మమకారము నీవు

భాషలెన్ని ఉన్నా
నీ ఆశే నా భాష
ఊహలెన్ని ఉన్నా
నీ ఊహే నా ఊహ -

శుభోదయం

శుభోదయం - నవోదయం
సుందర సూర్యోదయం - పావన భాగ్యోదయం -

ఈ పల్లెలు పట్టణాలు
ఈ ప్రభుత్వ యంత్రాంగం
ప్రజాస్వామ్య మంత్రాంగం
ప్రజల కోసమని తెలిపే
శుభోదయం - నవోదయం -

ఈ కొండలు, ఈ అడవులు
ఈ నదులు, ఈ గనులు
ప్రాజెక్టులు, పరిశ్రమలు
కష్ట జీవులందరీ కలిమి కోసము దేశ,
ప్రగతి కోసము అనే పావన భాగ్యోదయం -

పేద సాదలకు అన్నం పెట్టేటి చట్టాలు
నీడలేని వాళ్లకిళ్లు కట్టేటి పధకాలు
తెస్తామని తెలుపుతున్న
తీయని రాగోదయం -

ఊరూరా ఉచిత విద్య వాడవాడలో వైద్యం
ఇంటింటికి మంచినీరు
ఇస్తానని ప్రణాళికలు ఊరించే రసోదయం -

అవినీతికి తావులేని
కులమత కలహాలు లేని
నిరుద్యోగ పీడలేని
కరువు కాటకాలురాని
కాలం వస్తుందని ప్రకటించే మహోదయం !

గుండె మీద గుడులు

అందరు పాడే పాటకాదు
నీ వెందము నేనా
పాటరా ఇది
అందరు ఆడే ఆటకాదు
నా ఆనందము నీవా
ఆటరా ఇది –

నా మోహిని
నీ మురళి చేసుకో
నా వలపులు
నీ శ్రుతులు చేసుకో
తరళమైన నా నయన సరసిలో
తనివి తీర నీ రూపు చూసుకో!

నను దాచే
ఈ కారుచీకటులు
ముడిచితిరా
నా వాలుజడలుగా
నను వేచే ఈ తలిరుగాడుపుల
అల్లితి నా ఊపిరుల ఊయలగ!

మురిపించే
ఈ లోక సుఖాలు
మరపించే
ఆ నాక సుఖాలు
రాసిపోసి కట్టితి, రారా, నా
గుండెమీద నీకోసం గుడులుగ!

సమతా మందిరం

మమత మనసు పందిరిపై
కవిత పూలు పూచె
బాప్రురే! అనంత భావ
పరిమళాలు వీచె !

మాట మాట కలిసి, వెలుగు
బాట మీద సాగె
ఊహలలో వాస్తవాలు
ఉయ్యాలలు ఊగె !
మమత మనసు . . .

జన జీవనముల హసించె
అనుభూతుల ఆమని
నవతాంబరముల రణించె
యువతా సౌదామని !
మమత మనసు . . .

మనిషిని దీవించె ప్రకృతి
మమతా మంటపమున
ప్రగతిని పూజించె మనిషి
సమతా మందిరమున !
మమత మనసు . . .

తెలుగు వెలుగులు

తెలుగంటే వెలుగురా
వెలుగంటే తెలుగురా
తెలుగు వెలుగు దూర దూర
తీరాలను వెలిగెనురా !

వెలుగువోలె వినువీధుల
వెదలుటయే తెలుగురా
చెలిమి పోలె ఎద ఎదలో
మెలగుటయే తెలుగురా !

మంచి మనసు మాట్లాడే
మాటే మన తెలుగని
మంచి మనిషి అనుటకే
మరోపేరు తెలుగని
నిరూపించుకున్నప్పుడే
నీ దేశం తెలుగురా
నీ భాష వెలుగురా !

భాషలన్నిటికీ తెలుగు
భాష ఆత్మబంధువని
సంస్కృతులన్నిటికి తెలుగు
సంస్కృతి రససింధువని
చాటుటయే తెలుగురా
సమదృష్టియె వెలుగురా !!

విమానపు ఎదలో

కలగాదది నిజము
గాలిలోన గగనవీధి
కలిసికొంటిమే మనము.....

నీ వలపుల చలి మబ్బులు
కురిసెను వెచ్చదనం
నీ వెచ్చని చిరునవ్వులు
విరిజూచెను చందనం....

నా కౌగిలిలో నీవు
నీ కన్నులలో నేను
ఎగసిపోవు విమానపు
ఎదలో మనమిద్దరమూ.....

చిత్ర చిత్రమైన కళా
సీమలెన్నొ చూపావు
పలుకు పలుకులో ఒలికిన
భావ సుధలు త్రాపావు.....

నీవు సాగిపోతివి - నను
నేలమీద దింపివేసి
వీడిపోయితివి ఏదో
వీడని బంధమువేసి.....

నవ పరాగ విభవమిది
నా రమవైనావు నీవు
నా ఎదలో నాట్యమాడు
నా ఉమవైనావు నీవు....

మొక్కుబడుల మూటలు

తపంతో నీ కొండకు
మోసుకొని తెచ్చినట్టి
మొక్కుబడుల మూటలు.
కొండెక్కగానె
మరచిపోతి !

నిను చూడాలను కోరిక
తీరగనే,
తీరిపోయె కోర్కెలు, నిను
కోరకనే !
పారిపోయె కలతలు, నిను
చేరగనే !

దారి పొడుగునా నన్ను
పీడించిన పీడకలలు
చిటికలోన చితికి పోయె
నీ రూపం నా ఎదలో వెలుగగనే
క్షణమాత్రం నీ ముందర
నిలువగనే !

చదువుకున్న చదువులేవి
చాలవని
లోకానుభవములు, తెలుప
జాలవని
దిక్కులన్ని తిరిగి వచ్చి
దిక్కులన్నిటికి నీవేదిక్కని
తెలుసుకున్న తెరువరిని నేను –

వాసంత విశేషాలు

[illegible]
[illegible]
[illegible] కోకిల
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] వర్ణిస్తున్నది.....

[illegible]దేమని అడిగితె
[illegible] చెప్తే
[illegible] ప్రజలు
[illegible] వర్ణిస్తున్నది.....

[illegible] కొనజాలని
ఓటు విలువ తెలిసికొని
[illegible] పూచిన
[illegible] వర్ణిస్తున్నవి.....

విరుల, గిరుల, ఝరుల [illegible]
సిరులు విరిసి, వెలసి, పారు
[illegible] లేనట్టి [illegible]
సీమలు వర్ణిస్తున్నది.....

గ్రంథాలయం

గ్రంథాలయ మంటె
భావ గ్రంథాలయం
అక్షరాల వెలిగే
ఆనందాలయం -

ఆలోచించేవారికి
అమృతం గ్రంథాలు
ఏనాటికి విడిపోని
హితులే గ్రంథాలు -

రాతియుగంనుంచి మనల
రాకెట్టు యుగానికి
చేర్చినట్టి శతాంగాలు
చేతన గల పుస్తకాలు -

బుద్ధిబలం పెంచేవి
హృదయం కరగించేవి
భాషలన్నిటికి జీవం
పోసేవి గ్రంథాలే -

గ్రంథపఠనమాని మీరు
అంధులు కావద్దండి
గ్రంథాలయములు తరచి
అమృతాంధసులై పొంది

కడలి కెరటాలు

కొమ్మలలో కోకిలమ్మ
కుహూ కుహూమన్నదే
నిన్ను నిన్ను జంటకూడి
నేడే రమ్మన్నదే....

కొండమీద సెలయేటి
గుండెఝల్లుమన్నదే
మనము ఆడి పాడకున్న
మనలే నంటున్నదే....

పచ్చని తోటలు మోములు
వాడిపోవుచున్నవే
మన ప్రణయ వసంతముకై
వలచి వేచియున్నవే....

తెల్లని వెన్నెల, మొయిలు
తెరల దూరుచున్నదే
మన వియోగ విలయాగ్నికి
మందుచుంటి నన్నదే....

కడలి కెరటములు మనకై
కదలివచ్చుచున్నవే
తీరములో మనములేక
తిరిగిపోతున్నవే....

చీకటి లోకాన్ని చూచి
చంచల కంపించెనే
కంపములో మనగుండెలు
కలిపి కౌగిలించెనే....

నా గదియే నీ మది

కలలన్నీ నీకన్నుల
కానుకలయ్యె
నాదా లెన్నో నాలో
వేదాలయ్యె -

నే పాడిన పాటలన్నీ
నీ కన్నీరయ్యె
నీ కజ్జల రేఖలేమొ
నా కావ్యా లయ్యె -

మాట్లాడిన నీ మనసు
మౌనిని చేసె నన్ను
మూగవడిన నీ మోమే
మ్రోగించెను నన్ను -

అడగనప్పుడు ఇచ్చునట్టి
ఆత్మీయత నీది
అడుగుటయే ఫలమనుకొను
ఆదర్శం నాది -

నా గది తలుపులు నీకై
నే తెరచితిని
నా మదియే నీ గదియని
నే మరచితిని -

రామనామం

పక్షులన్నీ స్వామి పాటలైపోయె
పూవులన్నీ స్వామి పూజలై పోయె !
అడవిదారిని
రాముడరుదెంచగానే
అభయరూపస్వామి
అగుపించగానే !

సెలయేళ్లు స్వామికి
సేవలై పోయె
కాలిబాటలు రత్న
కంబళాలాయె
శ్రీరామ పాదాలు చెంత చేరగనే
నీలమేఘశ్యాము నీడ సోకగనే -

కొండలే తలలెత్తి
కోనలే గొంతెత్తి
పాడినవి శ్రీరామభక్తి గీతాలు
పలికినవి రఘుపతికి ఘనస్వాగతాలు
వనవాసమును కోరివచ్చాడని
అడవికి అయోధ్యనే తెచ్చాడని -

దండ కారణ్యమును
దరిచేరగానే
పర్ణశాలను పావనము
చేయగానే
లక్ష్మణ సమేత సీతారాములను చూచి
పరవశిల్లెను ప్రకతి సుకృతి తనదేనని -

మరపు మర్మం

ఎన్ని అనుభవాలైనా
ఎన్ని జ్ఞాపకాలైనా
శలభములై కాలిపోవు
చిత్రమైన మరపులో -

నిన్నను దిగమ్రింగుతున్న
నేడే నా మరపు
నేడును నిన్నగ చేసే
రేపే నా మరపు -

ఆకాశం పండించే
అనుభూతులు అన్నీ
మరపు కడలిలో కూలి
మాయమౌను ప్రతిరోజూ -

మరపే మనుగడ మనిషికి
మరపే ప్రాణం సృష్టికి
మరపే మనిషిని మరచిన
మనిషే మరపై పోవును -

గణతంత్ర గానం

ఆసేతుహిమాచలం
ఆమనియే నేడు
అందరి డెందాలు, పూల
పందిరులే నేడు....

వ్యక్తి వ్యక్తి కలసి, జాతి
శక్తియైన రోజు
ఆశయాలు ఆశలు, రా
జ్యాంగమైన రోజు....

కన్నీటిని తుడుచుకొని
పన్నీటిని తలచుకొని
పాటలు పాడాలి బ్రతుకు
బాటసారు లీనాడు....

సమతా స్వాతంత్ర్యాల
ప్రజాస్వామ్య సుమవనాల
పరిమళాలు తప్ప నాగు
బాముల మాటేల నేడు....

కోటీశులు - కూలివారు
కువలయాలు - గడ్డిపూలు
ఈ వాసంతేందిర
లీలా విలాస రూపాలు....

అదృష్ట దేవత

ఏదారిని వస్తావో - ఏదారిని పోతావో
ఎవరిని ప్రేమిస్తావో - ఎవరిని ద్వేషిస్తావో
ఊహింపగనైనలేము
ఓ అదృష్ట దైవతమూ !

దారినిపోయే వారికి కోరి వరము లిస్తావు
నిన్నె నమ్ముకున్నవారి కున్న దూడిపిస్తావు
ఎంత నిరంకుశురాలవో !
ఎంత పంతముల రాణివో !

విజ్ఞానధనులచేత వెర్రిపనులు చేయింతువు
అజ్ఞానాంధులకుకూడ అధికారము లిప్పింతువు
నీ నియము లెట్లోకాని
నీ న్యాయము లేమొకాని....

ఊరక ఒక నిర్దోషిని ఉరికంబం ఎక్కింతువు
హంతకుడగువాని నొకని ఆదరించి రక్షింతువు
ఏది న్యాయమో నీకు!
ఏది ధ్యేయమో నీకు -

నా కష్టఫలము మాత్రము
నాకు దక్కనీయవమ్మ
నన్ను మింటికెత్తకున్న
నవులపాలు చేయకమ్మ.

బాటసారి

బాటసారి ఎవరో
వేటకాడు ఎవరో
గుర్తించని పక్షులు
గురియయ్యే తుపాకికి –

కొలనులతో ఆటాడే
కొమ్మలతో మాటాడే
పక్షుల కేమెరుక మనిషి
రాక్షసికూడా అని –

ముద్దుమాటలేకాని
మోసపుబాసలు రాని
విహగాలకు తెలియదుగా
వింతమానవుల తత్వం.

నింగికి నేలకు మధ్య
నెయ్యము నెరపే పక్షులు
నరుడే దేవుడని నమ్మి
నాశనమైపోతున్నవి –

మనిషిచేత పక్షిచావు
మన రామాయణ మాయె
మనిషిచేత మనిషిచావు
మనుజాయణ మవుతున్నది –

మమతల మార్గం

కొరడాలు విసిరితే
కోకిలలు పాడునా?
కొడవళ్ళు ఝళిపిస్తే
కొమ్మలు విరబూయునా?

ఊలవేసి జోలపాడి
గాలిని లాలించుమా !
చెక్కిలి గిలిగింతపెట్టి
చుక్కల నవ్వించుమా !

మట్టిని ప్రేమించి చూడు
మణులు పండుతాయిరా !
రాలను పలికించి చూడు
రసము చిందుతాయిరా !

శ్రమజీవుల కొలచి చూడు
చైతన్యం చిందునురా !
పేదల ఎద తట్టి చూడు
పెన్నిధులే నిండునురా !

కన్నీటి శక్తి

ఎన్ని ఉన్నా మనకు
కన్నీళ్లు లేకున్న
భరియించ లేనట్టి భారమౌ బ్రతుకు !

శత్రువుల నెదిరించ
సాధనా లెన్నెన్నో
మిత్రద్రోహము, నధిగ
మించునవి కన్నీళ్లె ! – ఎన్ని ఉన్నా . . .

తప్పునకు పడుశిక్ష
తలదాల్చ వచ్చును
తప్పు చేయని శిక్ష
తట్టుకొను కన్నీరె !– ఎన్ని ఉన్నా . . .

ఒంటి జబ్బులు మాన్ప
ఉన్న వైద్యాలెన్నొ
మనసు గాయము మాన్పు
ముందు కన్నీరొకటె !– ఎన్ని ఉన్నా . . .

కష్టాలు కడగండ్లు
కడ తీర్చ లేనపుడు
రక్షించు మంత్రాక్షరాలు కన్నీరేను
ఎన్ని ఉన్నా . . .

భరతుడు

చక్కనైన శకుంతలకు
ఒక్కడే కుమారుడు
ఈ దేశం
తన పేరుననే వెల్గిన వీరుడు .....

ప్రేమలెన్నొ పుష్పించి
నోములెన్నొ ఫలించి
పుణ్యదంపతుల కడుపున
పుట్టినట్టి సోముడు .....

ఇంతనాడె పులులబట్టి
ఈడ్చిన భుజబలుడు
వెన్నతోనే విద్యలరుచి
గన్న బుద్ధిబలుడు .....

కన్నవారికేమొ కీర్తి
కలిగించిన ఘనుడు
సుఖముగ తాఁబ్రతికి ప్రజల
సుఖపెట్టిన అనఘుడు .....

తల్లికి ఒకరో ఇద్దరొ
పిల్లలే వరాలు
భారతీయు లందరపుడు
భరతుని రూపాలు .....

వింత విలువలు

తిట్టుటయే కవిత అయితే
మనదే నోబెల్ బహుమతి
కీచులాట క్రీడ అయితే
మనదే ఒలంపిక్ పతకం –

వంచనయే కళ అయితే
మించలేరు మన నెవ్వరు
ఆవేశమే బలమైతే
ఆపలేరు మన నెవ్వరు –

వాగ్దానమే దానమైతే
వరదులమే మనమంతా
ఊహలె ఉయ్యాలైతే
ఉడుపథాలు మన సొంత –

స్తుతియే స్నేహితమైతే
తోబుట్టువులం అందరం
దంబమె డంబరమైతే
జంభారుల మందరమూ –

రైను నదీ !

అలా అలా గలా గలా, పాడేనదీ
ఐరోపా హృదయంలో ఆడేనదీ
కలవంటి కథవంటి రైనునదీ
కదలించె నా మదిలో కవితానదీ . . . .

ఆల్ప్సు పర్వతాల ఒంట పుట్టినదీ
అందమైన ప్రకృతిఇంట మెట్టినదీ
ముచ్చటైన పచ్చగౌను వేసినదీ
ముదిమిలేని కళారాణి రైనునదీ కదిలించె . . . .

స్నానము జెనీవా కొలనుల చేసినదీ
షాపింగు జర్మనీలో సల్పినదీ
పూలేమొ హాలెండున ముడిచినదీ
కదలి కౌగలింపు చేరు రైనునదీ కదిలించె . . . .

ఒయారంగ తనదారిని సాగినదీ
ఒహో! ఆహో! అంచు జనం చూచినదీ
చిరునవ్వుల సౌభాగ్యం చిందినదీ
చిరయశస్వి రసతపస్వి రైనునదీ కదిలించె . . . .

మనిషి మనిషి రక్తమెంత పీల్చినదీ
మతంపేర మానవతను చీల్చినదీ
దేశపటాలెన్నోసార్లు మార్చినదీ
చూచిన సాక్షీమతల్లి రైనునదీ
కదలించె నామదిలో కవితానదీ....

ఆదర్శ పత్నులు

శక్తిపరున్ని యముణ్ని
యుక్తితోడ గెలిచినట్టి
సావిత్రే నా అనంత
సత్యవ్రతరా !

దుష్టశతక దుర్యోధను
వ్యష్టిగానె ఎదిరించిన
ద్రౌపదియే నాజీవిత
ధర్మరాజ్ఞిరా !

విలాసేంద్రు వంచనకు
శిలాశిక్ష భరించిన
సతి అహల్యయే నా
సద్గతి గౌతమిరా !

జితేంద్రియుల ఓడించిన
శృంగార రసనందిని
మేనకయే నాభావన
విశ్వమిత్రరా !

ఆజన్మాంతము కష్టా
లే జతగా బ్రతికిన
రామసీతయే నా హృదయా
రామ రామరా !

పరీక్షలో త్రిమూర్తులను
పసిపాపల చేసినట్టి
అనసూయే నా నిశాంత
గాయత్రిరా!

నింగి - నేల

నీ మనసేమో నింగి
నా మనసేమో నేల
కనుమేరల కలిసియుండు
కలకాలము వెలుగుచుండు.

నీవు హిమాచల శిఖరము
నేనొక చంచల పవనము.
నా ఇడుముల మబ్బులన్నీ
నీ ఎదలో కరగిపోవు.

భాషాపద ఘట్టనాల
పడి నలిగే పాట నేను
భాషా శిఖరాల దాటి
పయనించే భావ మీవు.

ఆనందమునకై వెదకే
అజ్ఞాన ధునిని నేను
ఆనందమె ఎరుగని పర
మానందార్ణవము నీవు.

ఓటు పాట

కోటీశుడు కొనజాలని
మేటిహక్కు ఓటురా !
నిర్భయంగ ఓటు వేసి
దేశభక్తి చాటరా !

ఓటు వేసినప్పుడు,
పొరపాటు చేసినావో
మేకవన్నె పులుల చూసి
మోసపోయినావో
దేశ స్వాతంత్ర్యం, దుశ్శాసనుల పాలౌరా !

ఎవ్వరేమిచేశారో
ఏమి చేయనున్నారో
తెలిసికొనక అభ్యర్థుల
కులమతాల వలలచిక్కి వేసినట్టి ఓటు
దేశానికి దొడ్డచేటు - ప్రజలకేమొ పాముకాటు

దోపిడీలు, నేరాలు, దురంతాలు పాపాలు
చేసినట్టి వారికి దయచేసి ఓటు వేయొద్దు
మనజాతికి మననీతికి కలనైన కీడు చేయొద్దు
ఎవ్వరెట్లు ఊరించిన, ఈమాట మరువొద్దు !

నీతినిజాయితిలేని, నీలి రాతలన్నీ
పసికట్టి వాటికి గుణపాఠం నేర్పండి
చిత్తశుద్ధి గల ప్రజాసేవను గెలిపించండి
సాటిలేని భరతదేశ సంస్కృతి నిలబెట్టండి.

ఇంద్రజాలం

ఏమిటి సాధించాము
ఇంతకాలము?
ఏదో పేరున సాగే
ఇంద్రజాలము -

కుల నిర్మూలనము కోరి
కుల నిర్మాణం చేసి
మాటలోన కాస్త మెలిక
మాత్రమే వేశాము -

ఒరులపట్ల మనపట్ల
ఒకే నియమ మెందుకని
స్వవిషయంలో కాస్త
స్వార్థం పాటిస్తున్నాం -

చెప్పేది చేయకుండ
చేసేది తలపోయక
త్రికరణాలు దేని కది
శుద్ధిగపాటిస్తున్నాం -

జాతిపక్షి నెమలి సరే
జాతిసుమం పద్మం సరే
జాతిగుణం ఏమిటంటే
మోసమని చెప్పాలా !

తెలుగు విశ్వరూపం

తేటగీతమైపోయె
ఢేమ్సునది
ఆటవెలది అయిపోయె
ఆంస్టర్ డాము -

రోములోన తెలుగువాణి
రోమాంచము కలిగించే
మారీషస్‌లో తెలుగు
మాట తేనె చిలికించె -

తెలుగు ప్రతిభ టెహరానుకు
వెలుగుహస్త మందించె
తెలుగులగని ఆమెరికాయె
నిల్లువెల్లా పులకించె -

మలయాలో తెలుగుతల్లి
మల్లెపూలు ముడుచుకుంది
మాస్కోలో తెలుగుకవిత
మైత్రిభాష నేర్చుకుంది -

తూర్పు పడమరలు తలుపులు
తెరచి స్వాగతము పలికెను
భారతాత్మ వెలుగు తెలుగు
భారతికి కళావతికి -

జన్మ భూమి

మంచుకొండ కొమ్ముఎత్తు
మన భారత జాతిశక్తి
హిందూ సాగరపు లోతు
ఎద ఎదలో దేశభక్తి !

గంగా గోదావరిలో
కావేరీ నర్మదలో
కృష్ణాకాళింది, సకల నదీ నద గళమ్ములలో
నినదించును భారతీయ నిర్మల ధర్మావేశం
కర్మభూమి మనదేశం –

దేవతలందరి కన్నా
దేశభక్తి మిన్నయని
అంబపలుకుతూంది
జగదాంబ పలుకుతూంది
సృష్టిలోన మనిషి మీదె దృష్టి నిలుపుతూంది –

భాషలన్ని ఏకమై
భారతినే కీర్తించును
మతాలన్ని కలిసి మెలసి మానవతను దర్శించును
వాదవివాదాలన్నీ వర్ణవర్గ కక్షలన్ని
విడనాడి భారతాంబ ఒడిలోనే వర్ధిల్లును . . .

కాశ్మీరపు చూపు చేరు
కన్యా కుమారి వరకు.
తూర్పు పడమరల కనుమలు
అంజలించు అంబుధులకు
ఆపోహలను వీడినపుడె అంతులేని కలిమి మనకు

బాపు ఉన్నాడు

ఉన్నాడు ఉన్నాడు బాపు
నిన్న, నేడు, రేపు ఉన్నాడు.....

నీలోన నాలోన
నిఖిలావనిలోన
శాంతికై క్రాంతికై
సాగు యాత్రలలోన
ఉన్నాడు ఉన్నాడు బాపు....

జాతిభేదములేని
నీతివర్తనలలో
మతవిభేదములేని
హితబోధనములలో
ఉన్నాడు ఉన్నాడు బాపు....

స్వార్థాల చెరబడిన
సత్యాల విడిపించ
సమరాల తడబడిన
శాంతిని నడిపించ
ఉన్నాడు ఉన్నాడు బాపు....

బ్రతుకులో మనిషికి
వెతల మానవతకు
ఆరనివెలుగు చూపు
అమరదీపము–బాపు....

రసధునీ కవిత

అంత్యప్రాసలకోసం
అరచే అజీర్ణ కవిత
అనుభూతికి తావులేని
అక్షరాలమూట కవిత
కాదని, రసధునీ కవిత వ్రాస్తున్నాను -

గణంపోతె పోయెకాని
గుణంపోయినట్టి కవిత
కాళ్ళుపోతె పోయెగాని
కళ్లు పోయినట్టి కవిత
కాదని, రసధునీ కవిత వ్రాస్తున్నాను -

భాషపోతె పోయెగాని
భావం పోయిన కవిత
జవంపోతె పోయెగాని
జీవం పోయిన కవిత
కాదని, రసధునీ కవిత వ్రాస్తున్నాను -

కథపోతె పోయెగాని
కల్పన పోయిన కవిత
ఆలోచనపోతె పోయె
అర్థం పోయిన కవిత
కాదని, రసధునీ కవిత వ్రాస్తున్నాను -

తెలుగు తేజోదయం

(అమెరికాలో తెలుగు తన్విని కన్న దంపతుల ఆత్మానంద శ్రుతి)

పాపపుట్టింది కనుపాపపుట్టింది
మన కంటిలో కొత్తచూపు పుట్టింది -

మన ఇంటి దీపమై
మాణిక్య రూపమై
తూర్పు పడమర మధ్య తొలి ఇంద్రచాపమై
నవశతాబ్దికి శాంతి సౌభాగ్య గీతమై
పాప పుట్టింది.....

ఆమెరికా మోముపై ఆంధ్రప్రకాశమై
కంప్యూటరీదేవి కరుణా కటాక్షమై
నూతన సనాతన వివేక సంకేతమై
పాపపుట్టింది.....

బాలాజిపై భక్తి - రాధికా అనురక్తి
రాశిపోసిన రాజరాజేశ్వరీ దీప్తి
లలిత మెచ్చిన కనకలక్ష్మి కళామూర్తి
పాపపుట్టింది.....

దుష్టశక్తులు జంకు దుర్గబోలిన తన్వి
సంకటమ్ములు బాపు, వేంకట స్వరూపిణి
బంధుమిత్రుల, రాసానంద బృందావని
పాపపుట్టింది......

తెలుగుతల్లికి, విశ్వ తేజోభిరామమై
భారతాంబకు విజయ తారావితానమై
గోదావరీ కృష్ణ గంగాత్మనాదమై
పాపపుట్టింది....

ఉగాది లక్ష్మి

ఉదాసీనముగ వచ్చే ఉగాదిలక్ష్మీ
నిజంగానె కలుగుతూంది నీపై జాలి

వచ్చావో లేదా, ఏమి
తెచ్చావని అడుగుతారు
కొమ్మకొమ్మలో దాగి కోకిలమ్మలు
బడిబడిలో గుడి గుడిలో బాపనయ్యలు –

ఏటేటా పేరుమార్చి
ఎలా నీవు వచ్చినా
ఊహాకల్పనలు చేసి ఉవ్విళ్లూరిస్తారు
సమయస్ఫూర్తి కలిగిన
సంప్రదాయులు
పచ్చడికే ముచ్చటపడు పండితవరులు –

ఏ పేరున ఏ తీరున
ఏపరువము తెచ్చినా
పాతచింతకాయ పచ్చడి వని తిడుతారు
అభ్యుదయులమనుకొనే
అల్లరికవులు
అసంతృప్తులు కుపితులు అధునాతనులు –

నిన్ను ఎలా వర్ణిస్తే
నిజమౌనో ఋజువౌనో
ఎగిరించుము నీవే
హే! కాలాక్షీ
లోకజనానందముగా ఓలోలాక్షీ !

గడుసరిమావి

ఎంత గడుసరిమావిగున్న
ఎండలను ఎదిరించె నన్నా ! -

కోయిల గళాలతో
క్రొత్త పాటలు త్రాగి
రసకేతనము లెత్తి
రాగిల్లిపోయినది - ఎంత గడుసరి . . .

అంబుధుల గుండెలే
అవిసిపోతుంటేను
మంచుమల కండలే
మరిగిపోతుంటేను - ఎంత గడుసరి . . .

గాలి గజగజలాడి
పారిపోతుంటేను
చేర్చి తననీడలో
సేద దీర్చిన జాణ - ఎంత గడుసరి . . .

భయము లేకున్నచో
బాధలే లేవురా
చల్లని రసాల వని
సందేశ మిదిరా.

గురజాడ

కారుచీకటి క్రమ్ముకున్న
తెలుగుభారతి జీవితములో
భానువై గురజాడ అప్పారాయ! వెలసితివి -

పుట్టుగానే పరిమళించిన
పూవువై సాహిత్య సుగతిని
నిత్యనూతన సౌరభాలు నింపి పోయితివి

దేశమంటే మట్టియనుకొని
మోసపోయిన భరతజాతికి
దేశమంటే మనుషులని, సందేశ మిచ్చితివి

ఆడబిడ్డల అమ్ముకొన్న
సంఘమునకు బుద్ధిచెప్పగ
సృష్టి చేసితివయ్య "కన్యాశుల్క" నాటకము

వేషభాషలు మార్చి, మోసము
చేసి బ్రతికేస్వార్థపరు లు
న్నంతకాలము మరువగలమా నీ గిరీశమును?

ప్రభువులకు ప్రాణమిత్రుడవై
ప్రజలకై ప్రాణమిచ్చితివి
లక్ష్మి కాదని నవ్య వాఙ్మయ లక్ష్మి గొల్చితివి

అచ్చమౌ జాతీయకవి నీ
వే యటంచు తెలుగు ప్రజలు
పాడుకొందురు అఖిల మానవ ప్రగతి గీతాలు

విదేశాలలో స్వదేశం

హాలండులో పూలపాట
విన్నాను
అమెరికాలో సిరులబాట
కన్నాను -

మంచుమల శిఖరాల
మౌనమంగళరవళి
ఆల్ప్సు కొండల గుండె
అంచులందున వింటి -

గంగపాడే పాట
రైనునోటా వింటి
యమునవలె థేమ్సు
రమణి పాడగ వింటి -

హిందూజలధి పాడు
హిందోళరాగము
శాంతసాగరములో
సావేరిగా వింటి -

ఏ ఊరువెళ్ళినా
మా ఊరె కనిపించె
ఏమనిషిలోనైన
నామనసె భాసించె -

స్త్రీ శక్తి

పల్లె సీమల ప్రగతి బాటవేసే చెల్లి !
కాలమే నీవెంట కదలివచ్చేను
"పంచాయితీ రాజ్" పాటపాడే తల్లి
దేశమే నీ కంటి దీపమై వెలిగేను

అబలవనుకున్న నీ ప్రబలశక్తిని చూసి
పల్లెపట్టుల ఎదలు పల్లవించేను
మధుమాస కోకిలము మార్పుగీతము పాడ
నవయుగ లతాంతాలు నాట్యమాడేను –

మనిషి పుట్టుకలోని మర్మమెరిగిన తల్లి !
కన్న బిడ్డల సుఖము కాంక్షించుతల్లి !
జగతి కంటకమ జనాభాను అదుపులో
పెట్టుబాధ్యతను చేపట్టవలెనమ్మా !

ప్రజల ప్రతినిధివియై బయలు దేరావంటె
పరిసరాలన్నింట పారిశుధ్యము వెలుగు
వీధి వీధిన వెలుగు విద్యుత్తు దీపాలు
ఊరూర కలుగును ఉపాధి అవకాశాలు –

గ్రామలక్ష్మివి నీవె గృహలక్ష్మినీవె
పొదుపులక్ష్మివి నీవె భూలక్ష్మి నీవె
ఆరోగ్యలక్ష్మి విద్యాలక్ష్మి నీవె
సకల సౌభాగ్య సమతాలక్ష్మి నీవె

ఆత్మ విశ్వాస దీక్షా దక్షురాలవై
స్త్రీ శక్తి మించినది ఏ శక్తి లేదని
దేశమంతట చాటవే విజయవల్లీ !
ఇంటింట తరగలెత్తవె పాలవెల్లీ !

శ్రమ శక్తికి నమామి !

నాగేటిచాలులో
నడిచేటి కూలన్న
కాలమే నీ వెంట
కదలి వస్తుందిరా !

నీ పాదముద్రల్లో
నీలాలు మొలిచెరా
నీ చెమటలో తడిసి
నేల పులకించెరా !

దున్నేవానిది భూమి
దోపిడిది మరుభూమి
కష్టజీవే స్వామిరా
శ్రమశక్తికి నమామిరా !

నీకొరకు చట్టాలు
నిర్మింపబడ్డాయి
నీ ప్రగతియే దేశ
నిర్మాణ పథమురా !

పాలేరుపంచకే
రాలేని శ్రీలక్ష్మి
పేదోళ్ళపై ప్రేమ
లేనట్టి భూలక్ష్మి
నీ ఇంట నిత్యముగ నిలచి పోవాలిరా !
నీ పొందు సత్యముగ కోరి రావాలిరా !

భారత వైభవం

ఇది మన భారతదేశం
ఎంతో సుందరదేశం
కలలు పంటలై పండే
కర్మభూమి ఈ దేశం -

ఈ నదులే మన ఎదలు
ఈ గిరులే మన సిరులు
ఈ గనులే మన కనులు
ఈ వనులే మన నిధులు
ఇది మన భారతదేశం....

ఈ మట్టిని ప్రేమిస్తే
మణులు దొరలి పడతాయి
ఈ రాలను సేవిస్తే
సుధలు ఒలికి పడతాయి
ఇది మన భారతదేశం.....

ఇట వెలసిన ప్రతిఊరూ
చరిత్ర భాండాగారం
ఇట వెలిగిన ప్రతిమనిషి
పురాసంస్కృతి సారం
ఇది మన భారతదేశం
ఎంతో సుందర దేశం....

గాంధీ చిత్రం

చిత్రము చిత్రము బాపూ
చిత్రము నీజీవితం
చిత్రము కురుక్షేత్రము
పవిత్రము నీ జీవితం -

దక్షిణాఫ్రికాలో
ధవళజాతి కుటిలనీతి
విలయతమోవలయంలో
వెలిగిన ధర్మజ్యోతి !

సత్యం శాంతి అహింస
సాధనాలుగా చేసి
దాస్యజడధి ఎడద చీల్చి
స్వాతంత్ర్యము తెచ్చావు -

మనిషికి మనిషికి మధ్య
మమకారం సహకారం
బోధించిన నీతత్వం భువనానందామృతం -

సకలశాస్త్ర మతసారం
త్రికరణశుద్ధే అని
ప్రకటించిన పాటించిన ప్రగతియోగయోగీశ్వర !

నీ ఆశల అటన్‌బరో
నీ చేతల కిన్‌స్లే
రూపించిన చలనచిత్ర రూపము లోకవిచిత్రము
జగచ్ఛాంతి హితపత్రము- చిత్రము నీ జీవితం -

చీనీ చీనాంబరాలు

చిట్టి చిట్టినవ్వులతో
చుట్టుకొంటివి
పట్టపగలె నా గుండె
పట్టుకొంటివి.....

చీనీ చీనాంబరాలు
కట్టుకొంటివి
సంబరాల గొబ్బిళ్ళు
పెట్టుకొంటివి
రాక రాకతోనే ఆకట్టుకొంటివి -
పేరులేని చెట్టుమీద
పిట్ట నంటివి
ఆరిపోని వెలుగు గుండె
గుట్టునంటివి
కేల కేలుపట్టి ఈల పెట్టుమంటివి -
తలపు వలపు కొట్టు తలుపు
తట్టుమంటివి
కానరాని దేదో కాని
పెట్టు మంటివి
ఒట్టు, లోకమంతా కనుకట్టు అంటిని.

భారతీయ విద్యాభవనం

భారతీయ విద్యా భవనం
బాల బాలికల పూలవనం -

ఇక్కడి చక్కటి వాతావరణం
శివసుందరము జగన్మోహనం
శారదా రమాశక్తి తోరణం
సిరి చిరునవ్వులు కళకళలాడే
చిరంజీవుల ప్రగతి వాహనం -

కులమత వర్గ విభేదం లేదు
కలహాలకు తావసలే లేదు .
నవయువతా స్వప్నాల కోటలో
భవిష్యత్తుకు భయమే లేదు -

ఆటపాటల తోట ఇది
అనురాగాల మూట ఇది
సమైక్య భారతి రూపమిది
కళా సంస్కృతుల దీపమిది -

బాలకృష్ణులు యశోరాములు
దివ్య ప్రతిభాదేవి బిడ్డలు
స్నిగ్ధహృదయులు, ప్రియభాషణులు
వర్ధిల్లే విజ్ఞానాలయమది
రంజిల్లే నవరత్న ఖని ఇది -

ప్రజల పాట

ప్రజలదే మన దేశము
పేద, ప్రజలదే ఈ దేశము -

ప్రజలేను యజమానులు - ప్రభుతయే ధర్మకర్త
ప్రజల ఆదేశాలు పాటించడానికే
సామాన్య జనకోటి సంక్షేమసేవకే
పాటు పడుచు, ప్రగతి బాటలో సాగాలి -

కూడు, గూడు, గుడ్డ కొరత తీర్చిననాడే
నింగి నంటే ధరల నేలదింపిననాడె
ప్రజల కోర్కెలు తీరు పనులు జరిగిననా డె
ఏ ప్రణాళికయైన ఏ పథకమైనా
సార్థకమౌనని చాటి చెప్పాలి -

పేద వర్గాలను పీల్చుకొని తిన్నట్టి
ఆడపడుచులను పీడించుచున్నట్టి
అవినీతియే నీతిగా మెలుగుచున్నట్టి
శక్తులన్నిటి ఆటకట్టించవలెను !
యుక్తులనో మట్టి గరిపించవలెను

నిలువనీడలేని నిర్వాసితులను
మురికి వాడల్లోన మూల్గేటి వారిని
ఆదుకొన్నప్పుడే అభ్యుదయమౌను
పెంపు చేసిననాడె పెను విజయమగును.
దున్ను వారిది భూమి, దోపిడికి మరుభూమి
కష్టించు ప్రజలేను కనిపించుదేవుళ్లు !

సహజ వనరులు 'పరిశ్రమలేను గుళ్ళు'
పల్లవినే జాతి గీతాలు నడపాలి !
నీతీ నిజాయితులు జ్యోతులై వెలగాలి !

చెట్టు మహిమ

చెట్టే మనిషికి తోడురా
చెట్టే పుడమికి నీడరా
చెట్టే మట్టికి ప్రాణంరా
చెట్టే గాలికి గానంరా !

చెట్టు పచ్చగా శిరమెత్తినచో
ఎండల గుండెలు అదరునురా
చెట్టు చల్లగా చిరునవ్వినచో
మబ్బులగుండెలు కరుగునురా !

అడవిని పుట్టెను
ఆదిమానవుడు
అడవినె పెట్టెను
వేదమానువుడు
చెట్టేమనిషికి తోడురా . . .

చెట్టే పూలకు మేడరా
చెట్టే పక్షికి గూడురా
చెట్టే అన్నము పెట్టేది
చెట్టే ఇంటిని నిలబెట్టేది . . .

చెట్టే ప్రగతికి మెట్టురా
చెట్టే ప్రకృతికి పట్టురా
చెట్టు పెట్టుటే పుణ్యంరా
చెట్టు కొట్టుటే పాపంరా !

భారత దర్శనం

బయలుదేరా రదే
బాలబాలికలు
భరతదేశము చూడ
మురిసేటి వెలుగులు –

వింతగా ఎంతయో వెదకేటి కళ్లలో
విజ్ఞానదీపాలు వెలిగిపోతుండగా
బయలుదేరా రదే బాలబాలికలు . . . .

పిన్నారి భంగిమల
చెన్నారు చేతులు
చిత్ర చిత్రా లెన్నొ
చిత్రించుచుండగా బయలుదేరా . . . .

యువగీతములు పాడు
నవశక్తి పాదాలు
దూరతీరాల దరి
చేర బోతుండగా బయలుదేరా . . . .

డెందాల కందాలు
విందు చేస్తుండగా
ప్రకృతిగని, ప్రగతిగని పరవశములో తేలి
బయలుదేరా రదే బాల బాలికలు . . . .

రమ్యమైన రహస్యాలు

ఆమె　　విరిసి విరిసి వెడలిపోవు
　　　　వెన్నెల ఎటకేగునో
　　　　ఆడిపాడి అగుపడని
　　　　ఆమనులెట దాగునో !

అతడు　వన్నె తరగనట్టి, నీ కన్నుల్లో దూరెలే
　　　　వాడిపోవు టెరుగని, నీ వలపు తోట చేరెలే !

ఆమె　　తొలి సంజ వెంట వచ్చి మలి సంజ వెంట పోవు
　　　　ఎనలేని వెలుతురంత ఏమై పోతున్నదో !!

అతడు　శూన్యమై నా జీవిత దైన్యమును వెలిగించే
　　　　చోద్యమైన నీ చూపుల చుక్క లౌతున్నవిలే !

ఆమె　　నల్లని మబ్బులపైన నటన మాడు తటిల్లతలు
　　　　చిటికలోనె ఎందుకొరకు మటుమాయ అవుతున్నవి ?

అతడు　మబ్బులు, మతిపోయి పెట్టు బొబ్బలను భరించలేక
　　　　అందంగా నీ ఒంటికి అల్లుక పోతున్నందుకు

ఆమె　　చేరువుగా పోతుంటే దూరదూరమై పోయే
　　　　దిక్చక్రాలను త్రిప్పే దివ్యశక్తి ఎటనున్నదో ?

అతడు　అందినట్టె అందినాకు అంతకుండ పోతున్న
　　　　స్వప్నమయీ! నీ అనంత సౌందర్యంలో ఉన్నది.

రసావేశం

వడగాలివై వచ్చి
వాసంతమైతివి
మోడుబ్రతుకును పూల
మేడగా మలచితివి
నీ చేతి చలువందునా
నా చేతనమ్మందునా !

మౌనముగ వచ్చితివి
మనసు పలికించితివి
గున్న మావికి వలపు
గొంతుకై పోయితివి
నీ రాగ మహిమందునా
నా యోగ బలమందునా !

పాడినదె పాడితివి
పరవశుని చేసితివి
మండుటెండకు మధుర
మాకందమైతివి
నీ - రసావేశమననా
నా - రససిపాస యననా !

వెర్రిగా నాకొరకె
వెదకినటులే వచ్చి
నన్నె వెర్రిని చేసి
నవ్వుకొనుచున్నావు
ప్రజ్ఞ నీదే యందునా
ఉపజ్ఞ నాదే యందునా !

పెదవి విప్పి

పెదవి విప్పి చెప్పాలా
ప్రేమిస్తున్నానని
ఎడద విప్పి చెప్పాలా
పూజిస్తున్నానని -

నా కమ్మని కలలన్నీ
నీ కౌగిలి పంటలే
నా జీవన కళలన్నీ
నీ కన్నుల వెలుగులే -

నే కట్టే గుడులన్నీ
నీ గుండె ఓడనే
నే పాడే పాటలన్నీ
నీ పెదవుల మీదనే -

నా తలపుల పూలన్నీ
నీ తలలో ముడిచాను
నా ఊహల రెక్కలన్నీ
నీ చూపుల పరచాను -

అన్నీ తెలుసుకున్న నీవు
నన్ను తెలుసుకోలేవా
మిన్ను మన్ను కలిపే నను
నన్ను చేర రానీవా!

నీ రూపము కనదలచి

నీ రూపము కనదలచి
[illegible]
[illegible]
[illegible] -

[illegible]
[illegible]
[illegible]
[illegible] -

ఏడు కెరటములలో నీ
వింతవన్నెలను కందును
కన్ను రెప్పలలో నీ
కలకంఠము వినుచుందును -

నిశి దివ్వె నీవు ఐతే
చిట్టి వాడనై పోదును
నీ తలపుల తావులతో
నింగి శిఖరమై పోదును -

రాకాశశిబింబ మీవు
రాకెట్టు చకోరి నేను
ఊహల రాదారు వేసి
ఉడుపథాల నేలుదాం -

కేలిబొమ్మ

కేలిబొమ్మను చేసినావు
నా మీద
జాలైన పడవేమి నీవు !

చదువులెన్నో చదివినాను
సకల
శాస్త్రాల సారమెరిగాను
కాని నీ రూపము
కని జేలనై పోదు....

తెలివితేటలు మెండు నాకు
తెలుసు
తెల్లముగ మంచి చెడు నాకు
ఎందుకో నీ మోము ముందు
మందుడ నౌదు....

ఖండఖండాలు చూశాను
దండి
దండికవితలు వ్రాసినాను
కాని నీచెక్కిల్లకడ
విస్తుపోయేను....

సిరులు సంపదలెన్నొ కలవు
నాకు
తరగనియశోరాశి కలదు
ఐన నీ పదధూళికై
చేయి సాచెను....

ప్రణీతా ! విజేతా !

శైశవంబు - పర్వము ప్రియమైన సుతా !
నిన్ను మాకైతే ఇదేం నీవే ప్రణీతా !

మమ్మీ - డాడీ నీకు
మనసారా దీవించి
అమ్మమ్మ తాతయ్య - నాయనమ్మ
మా ప్రణీతమే ప్రతిభా ప్రతీకయని ఉప్పొంగిరి

నీ సోదరుడు ప్రీతమే
నిలువున పులకిస్తుండె
బంధుమిత్రులందరూ ఇంపుచేసుకుంటుంటే
డెట్రాయిట్, లోన తెలుగు వెలుగై నర్తిస్తున్నది
జూలై ఒకటి నిన్ను జోడుగ లాలిస్తున్నది

కొత్త ఇంటి కోటకు జయకేతనమైతివి నీవు
అందాల మహల్ లో ఆనంద దీపమై తిరిగేవు
రాగాల కొలనులోన రాజహంసవైతి నీవు

నీవు కన్న కలలన్నీ నిజాలైన రోజు ఇది
నిన్ను కన్న తలిదండ్రులు ధన్యులైన దినము ఇది
"గ్రాజుయేషన్" అను నీ విజ్ఞానయాత్ర విజయమిది

నిక్కముగా నీవిప్పుడు - రెక్కలు వచ్చిన పక్షివి
చైతన్య వివేక దీప్త స్వేచ్ఛా జీవివి నీవు
ధైర్య సాహసాలు ఎపుడు దారిచూపు యాత్ర నీది
కాలమె నీవెంట ఎపుడు కదలి వచ్చు ప్రగతి నీది
విజయ పరంపరల తోడ వర్ధిల్లుము ! చిరంజీవి

(1-7-2001నాడు అమెరికాలో గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంలో కానుకగా అందించిన ఆశీర్వాదం)

చదువు యోగం

ఓనమాలు దిద్దుతుంటె
ఒళ్ళు పులకరిస్తోంది
బాలశిక్ష పట్టుకుంటె
బ్రతుకు పరిమళిస్తోంది -

అక్షరాలలో ఎంతటి
అమృత మున్నదో!
చదువుకున్న వానికెంత
శక్తి ఉన్నదో
తెలుసుకొంటి, నను నేనే
తెలుసుకొంటిని -

చదువుతున్న కొలదీ
గుండె వెలుగుతున్నదీ
చదువుకొన్న కొలదీ
చూపు కలుగుతున్నదీ
శారదాంబ నా కిప్పుడు
తల్లియైనది
తల్లినిమించి చదువుల
తల్లియైనది -

ఓరయ్యో! నాకు చదువు
యోగం లేదనుకొంటి
ప్రయోజనులకే విద్య
వరమని నే తెలుసుకొంటి
చదువుకుంటె తేనిపోని
సంకటాలు లేవురా
రాత నేర్చుకుంటే
తలరాత మారిపోవురా !

నివేదన

[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

వేణుగాత్రి

నవరంధ్రముల బొంగు
నా దేహము
మోహించిరా నీవై
మురళీధరా !

వెదురు బొంగని నన్ను
వెక్కిరించకురా !
కొయ్య బొమ్మని నన్ను
కొట్టి వేయకు రా!

వెండమున కద్దుకో
అందెకనగలవు
నందనందన ! నవ్య బృందావనాలు
ఆనంద రాసలీలా నందనాలు !

స్వర్ణ భూషలు రత్న
హారాలు లేవని
పాతకోకల పల్లె పడుచునను కోకు
చల్లలమ్మే గొల్లపిల్లనను కోకు !

మట్టికుండను పోలు
మబ్బులో ఉన్నట్టి
జీవనాదాలు, నా జిహ్వపై పాడు
మెరుపు తీవెలు నా మెయినిండ ఆడు!

ఏ భావములు ఎన్ని ఊదుకుంటావో
ఏ పాలు లేరీతి పాడుకుంటావో
స్పర్శించి నావో స్వర గాత్రినైపోదు
పెదవి ఆనితివా రసపాత్రనై పోదు

అందమే ఆనందం

ఎన్నెన్ని అందాలు ఈ సృష్టిలో
ఎన్ని ఆనందాలు ఈ బ్రతుకులో
కదిలే కెరటాలపై
కదులు నౌక అందం
కొండ కొమ్మల్లో
కూసుకుండు నౌక అందం -

తేలే మబ్బులలో
తేలువానందం
ఆకాశాన విమాన
యాన మానందం -

పక్షి ఒడిలోన
పక్షిల్లు ఒక అందం
పక్షులాలకు
అటుపట్టు నౌక అందం -

పూలు నవపూలు పొంగించు ఆనందం
ఉషయు సంధ్యారాగ విభవ మానందం
అన్ని అందా లొక్కటయ్యె నీయందే
అన్ని ఆనందాలు అదు నీ యందే -

అంద మానందం
ఆనంద మందం
అందుకే నాగమ్మమాయె
నీ దెందం -

వలపు తీపి

నీవు కొరికిన ఉసిరికాయలు
నాకు తీయని ద్రాక్షలా
నేను కొరికిన మామిడికాయలు
నీకు చేదు గింజలా -

పలుకవేని నిన్నడిగినా
నీ పలుకు బంగారం
పలికితే నా పలుకుకందని
కలత నిండారం !

నీవు తాకిన నా తనువంత
వేసవి ఎలపొంతమా
మనువసంతం తాకినప్పుడు
మైమరచే పూమనసా -

సమసంతము నీవెయున
నీ పెను మొగ్గలు వేయును
నవ్వుతే! నీలోన
బృందావనాలు పూయును -

మంచుమల ఎద కరిగితే
పలించునా గంగాఝరి?
కదలి కష్టముకానిదే
చమరించదేమొ పయోధరి !

రాగసాగమై త్యాగశరధై
కరగితి మరగితి నీకై
ప్రేమఘనినై దయాంబుదమై
ఆడవే పాడవే నాకై -

సారంగపాణి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

పల్లవి లేని పాట

పల్లవిలేని పాటేనా
గమ్యం లేని బాటేనా
నా బ్రతుకు !

నా చరణాలకు దారిచూపుతూ
నడిపించే దర్శకులెవరో !
గమ్యం చేర్చే ఘనులెవరో !

పల్లవిలేని పాటలు పాడే
పక్షిని నేనై పోయానా
బాటలేని కారడవిని చిక్కన
బాటసారి నైపోయానా !

మాటలు దొరకని భావాలేవో
మథిస్తున్నవి నా మదిని
భావం తెలియని భాషలు ఏవో
పలికిస్తున్నవి హృదిని !

చిరునామాయే లేని గమ్యం
చేరే దెట్లో చెప్పేదెవరు ?
దొరికిన దారిని చూసుకుపోతే
తుదకు చేరునది ఎక్కడికో !

ఎందుకు ప్రేమింతు

[illegible]

చిత్రము - పత్రము

చెలియ పంపె ఒక పత్రము
దాని వెంట తన చిత్రము -

పత్రములో దాచింది
ప్రణయభావ శతపత్రము
చిత్రములో దాచింది
చిరునవ్వుల చైత్రము -

పత్రములో ప్రతిమాట
చిత్రమైన ఒకపాట
చిత్రములో ప్రతిరేఖ
చెప్పరాని ఒకలేఖ -

చిత్రంలో పత్రంలో
చిత్రించిన దొకటేను
ఒకటే రూపము - ఆత్మ
ఒకటేను - తాను - నేను -

పత్రము పఠించాను
పంచాక్షరినై నాను
చిత్రము దర్శించాను
చిన్మయుడైనాను -

సమైక్యతా రాగం

మంచుకొండ హిమశిఖరాన
మంచు ముద్ద పేరు
పచ్చదనాల పంట, కనుక్క
కాలువలు ఉరుకు ...

గంగా సింధూనదాలు
గోదావరిలో పొంగు
గోదావరి తరంగాలు
కావేరి గంగా పైనాట.....

కాశ్మీరపు కోవెలను
కన్యాకుమారి పలుకె
కోణారక శిల్పాలను
ఖజురాహో అత్మతలచె.....

అందాలా ఊలవేయు
అగర్తలా గర్జించును
భరతజాతి సమైక్యత
ప్రకటికోట నిర్మించును.....

మంజీర నాదం

మోగావేం మంజీరా !
మాటలాడవు నాతో
చెప్పరాని దేమిటి. నీ
చెలిమికోరు నాతో -

పేరుకు తగినట్లు నీవు
ప్రేమరాగ మంజీరవై
ఊరుకు వగినట్లు పాట
తీరు తుమ్మెదకు జోడై -

ఏదో అపఘాతికి. నీ
ఇంటిముందు వేసియుంటే
అడగకుండనే పెట్టే
అమ్మవు నీవని అంటి -

తరతరాలచరిత్రను
తలనిండా ముడుచుకున్న
నాదమంజరికి పలుకుము !
నాభావ విపంచికపై -

పాడుటయే ప్రాణముగా
ఆడుటయే మనుగడగా
వెలిగే మంజీరా ! నీ
వెలుగే నా ఆదర్శం -

(మెదకుజిల్లా గుండెలో పలికిన మంజీరానదీనాదం)

రసరాగాలు

[illegible] నీ [illegible]
[illegible]
[illegible] ! నీ [illegible]
[illegible] !

[illegible] నీ
[illegible]
[illegible] నే [illegible]
[illegible] !

[illegible] నీ
[illegible]
[illegible] వసంతమురా
[illegible] రస శిల్పమురా !

నీ ఊతకూడిన
నీ కుంజమైనా
రమణీ! బృందావనముతే
రాసకేళి అనుభవముతే !

కోమలా ! నీ
రూపము వెలిగిన
నా కను గుమ్మలె రత్నాలురా
నాకము చూపే దివ్వెలురా !

మధుర గాత్రి. నీ
మనసు పలికితే
వెదురుబొంగు, నా వేణువెందుకు?
గాలి ఈల, నా గాన మెందుకు

ప్రగతి పాట

పాయలన్నిటి మేటి ఏది?
ప్రగతి పాట
ప్రగతి పాటకు పల్లవేది
పల్లెసీమ -

పాడరా ఒక ప్రగతి పాట
బ్రతుకు తోటలు పల్లవించ
పచ్చదనముల వెచ్చదనముల
పల్లె కోకిల పరవశించ -

అల్లుకో ఒక క్రొత్త రాగం
అఖిల లోకం పరవశించ
క్రొత్తదనముల క్రొన్నదముల
గుండె మావులు గుస్తరించ -

పెంచు సమతా ప్రేమ భావం
పేదరికములు అంతరించ
అందములు ఆనందములతో
అవనికి కనువిందు సేయ -

కుల నిర్మూలనం

మనకు మనం పులుముకున్న
మలినంతా కులం
మనకు మనం చేసుకున్న
మోసంతా కులం -

గంగవంటి, సింగి వంటి
మనసంస్కృతి మనమతం
కులమను మాలిన్యంతో
క్రుళ్ళిపోయె, క్రుంగిపోయె -

మానవతకు మనమిచ్చిన
మహావిషం కులతత్వం
భరతభూమిలో పండిన
భ్రష్టత్వం కులతత్వం -

కులానికి విడాకులిచ్చి
ప్రేమను పెళ్లాడినట్టి
యువతీయువకులే, భావి
భారతనిర్మాతలు -

కులనిర్మూలనంచేసి
క్రొత్త సమాజం తీర్చి
వేదసంస్కృతిని, సమతా
వేదికపై నిలుపుదాం -

సంగీత సాహిత్యం

వాప్తరే కంఠం నుండి
బ్రహ్మ కవిత పుట్టాలి
తిస్రగతి చతు స్రగతి
సహస్రగతుల సాగాలి !

మాత్రా ఛందస్సులకు
మధురిమలను కలిగించే
భావజాలమే కవితా
జీవన మతి కావాలి !

సప్త స్వరములకు, కళా
దీప్తుల హారతులిచ్చే
సుందర రసబంధుర
పద బంధము లుదయించాలి !

నాల్గు తీర్ల అభినయ
నాట్యములను ఆడించే
హస్త ముద్ర లెరిగినట్టి
అక్షరాలు వెలగాలి !

శ్రుతిలయ శోభాయుతమై
సంగీతము పలికించే
సత్యాదిత్యాభ నుండి
సాహిత్యం రావాలి !

రాజీవ నేత్రి

ఓ ఇష్టలోకైక
నా వనదేవతవి
రాజీవనేత్రి నీవే !

నా బాధ తెలిసికూడ
ఈ ఒక్క మాటైన
నా తలపు నా రేపు
నిజమై చెప్పావు -

ప్రేయసీ ప్రియులంటే
ప్రేమించువారుంటే
పేరు పెట్టరాని
ప్రేమ మనదంటావు -

వయసేల నీ మనసు
వయస్సు చాలంటివి
ధనమేల మన త్యాగ
ధనము మేలంటివి -

ఈ లోకయాత్ర మనకు
ఎంత కాలం అంటె
కలిసిపోయేది అంత
కాలమని అంటావు
స్వర్గం మెండులకంటె
వ్యాఖ్య వలదంటావు -

ధర్మభూమి

వన్నె వన్నెల పూలతోట
మన్ను మిన్నుల కలుపుబాట
భరతదేశం భారతీయుల
తరతరాల వరాలమూట -

పౌరుషం కాశ్మీర గిరుల
తుషారమందు కృశానువయ్యో
చేతనం కన్యాకుమారిని
సింధు భంగములందు పొంగెను -

యుగ యుగాల చరిత్ర సారం
ఒలుక బోసెడి గాంగనీరం
హితములెన్నో మతములెన్నో
శ్రుతుల పాడే కృష్ణతీరం -

ఐక్యమత్యం ఆయుధంగా
అసురులను దుష్టులను ద్రుంచి
రామలక్ష్మణ పాండవేయులు
ప్రేమ నేలిన ధర్మభూమి -

చల్ల చల్లని మంచుమలకు
చల్లని మహాంబుధికి మధ్య
వెచ్చదనములు, పచ్చదనములు
విరిసినట్టి విశాలభూమి -

శివకోకిల

కంటకాల చెదిరించే
కథ చెప్పుతూంది గులాబి
మంటలంటార్ద్రై గాన
మధువు ఒంపుతూంది మావి -

వైదిక పాశవ శక్తుల
చెండాడేటట్టుగా
చేయును గీతాబోధ
కోకిల వేదాంతి -

చైత్రయాత్ర సాగించే
జనశక్తికి జై జై అని
చెట్టుచెట్టుపై చైత్రం
పట్టె మార్పు జండాలు -

దోపిడీలు మండగాలు
పాపాలిక తగ్గునని
పంచాంగం పఠించేను
ప్రగతివాద పక్షులు

చేదు తీపి కలిపిపాడు
శివకోకిల మీ ఉగాది
సమతా నవతానంద
సరస జీవన వినోది -

సంక్రాంతి జయంతి

ఇదే కాంతి. ఇదేశాంతి
ఇదే మకర సంక్రాంతి
ఏటేటా ఏతెంచె
ఎనలేని జయంతి –

ఆసేతు హిమాచలం
ఆవరించు ఏ క్రాంతి
అందరి డెందాలను
అలరించే వాసంతి – ఇదేకాంతి

మంచుపైట సవరించి
పొలాలన్నీ పండించి
పేదల గాదెలు నింపే
ప్రియదర్శన సీమంతి – ఇదేకాంతి

గొప్ప గొప్ప ఆశయాల
గొబ్బిళ్లను వెలయించి
కమ్మని ఆలోచనల
గుమ్మడులను పూయించే
బుద్ధుల పెద్దమ్మ ఇదే
మనదేశపుటమ్మ – ఇదేకాంతి

దేశభక్తి – ధీశక్తి
దీపాలను వెలిగించి
దూదూ బసవన్నలకు
ధీరోద్ధతి బోధించే
సమతా సౌభాగ్యవాణి
మానవతా కళ్యాణి – ఇదేకాంతి

అనుబంధాలు

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] -

[illegible]
నే పాడిన కోకిలను
[illegible]
నే పూసిన మల్లికను -

నీ ఊహల లోకంలో
[illegible]
[illegible]
[illegible] -

వేణుగానం

ఎన్నెన్నో నదులు దాటి
యమునాతీరం చేరితి
వేలవేల ఋతులు రోసి
వేణుగానం కోరితి -

యమున అలలు
నా వలపులు
వెన్నెల ఊయల లూగును
వేణువులో
నా తలపులు
గానలహరులై సాగును -

చీకటి, యమునాతటిపై
శ్రీకృష్ణాకృతి దాల్చెను
అందము - ఆనందముతో
బృందావనియై కొల్చెను -

గోపాలునికై వెదకుచు
గోపికనై పోతిని
వేణుపాణి కానలేక
వేణుగానమై పోతిని -

తెలుగు తల్లికి నోబెల్ బహుమతి

తేవాలి నోబెల్ బహుమతి
తెలుగుతల్లికి
మణిమకుటం పెట్టాలి
మనభారతికి -

మనిషి మనిషికీ మధ్య
ప్రేమమందిరాలు కట్టి
ఆగమశిలాక్షరాలు
త్రికరణాల పలికించి
తేవాలి నోబెల్ బహుమతి తెలుగుతల్లికి -

ఖండ ఖండముల గుండెలు
అఖండమాలగా కూర్చి
సమతా సౌభాగ్యరమకు
శాశ్వతతోరణం తీర్చి
తేవాలి నోబెల్ బహుమతి తెలుగుతల్లికి -

ఆనందస్పందనాన
ఆబాలగోపాలం
తేలిపోవు శబ్దపథము
కాలాటవిలో వేసి
తేవాలి నోబెల్ బహుమతి తెలుగుతల్లికి -

చుక్కలతో శూన్యంతో
చుట్టరికం నెలకొల్పి
మనిషికి దేవునికి ఒకేమాతృభాష నేర్పించి
తేవాలి నోబెల్ బహుమతి తెలుగుతల్లికి -

వలపు పిలుపు

(ప్రణయ గీతం)

నీ చూపులు తాకగానె
చిత్తై పోయాను ప్రియా !

నీ నవ్వులు చూడగానె
చిందులు వేశాను చెలీ !

నీ చిందుల సందడితో
చిరునవ్వై పోతి సఖా !

చిరునవ్వుల మెరుపుల్లో
పరవశుడై పోతి సఖీ !

పరవశుడవు నీవైతే
పరవశతను నేనైతిని

ఇహపరాల స్ఫురణలేక
ఇరువుర మొకటైపోతిమి

"అద్వైతం" అంటె ఏమొ
అక్షరాల కనుగొంటిమి

ప్రణవాద్వైతం వంటిదె
ప్రణయాద్వైతం సఖీ!

రాను రాను మనమిప్పుడు
రసాద్వైతులం సఖా !

పేరు గన్న పిచ్చయ్యలు

పెంపులేదు లోకానికి
పిచ్చయ్యలు లేనిదే
పొందలేము ఏ ప్రగతి
కొందరికి మతి పోనిదే !

పిచ్చి ప్రశ్న కలిగించిన
పిచ్చి వలన ఓ అయ్య
వామలూరు వాడైన
వాల్మీకి పిచ్చయ్యే !

రాగ, భోగ, త్యాగ, యోగ
రహస్యాలు, అలవెలది
వేదముగా కూర్చిన
వేమయ్యా పిచ్చయ్యే !

చేతికర్రతో జగ
జ్జేతల నెదిరించి, భరత
జాతికొరకు బలియైన
తాతయ్యా పిచ్చయ్యే !

నేలగుట్టు కనిపెట్టిన
న్యూటనయ్యా పిచ్చయ్యే
నీటిగుట్టు కనిపెట్టిన
మేటికూడ పిచ్చయ్యే
పెంపులేదు లోకానికి
పిచ్చయ్యలు లేనిదే....

పూజనీయులు

అత్యాచారాలేల
ఆడవారిపైనా
అహంభావమేలా నీ
అబలత్వము పైనా ?

అమ్మ తలపు, ఆలివలపు
అనుగుచెల్లి. తనయ పిలుపు
కనపడదా నీకు మగువ
కరుణామయ రూపంలో -

కొరడా విసిరినచో ఏ
కోకిల పాడునురా
నిప్పులు కురిపిస్తే, ఏ
నెమిలి ఆడునురా ?

ఒకసతి జోలికిపోయి
ఓడారు త్రిమూర్తులే
రావణు పని ఏమయ్యె
రమణిని అవమానించి ?

దేశకాలముల జీవన
దీపమురా శక్తి
శక్తిని సాధించుము, స్త్రీ
శక్తిని పూజించి -

ఓటు హక్కు

అన్ని హక్కులకన్న మిన్న
అదనీ ఓటు హక్కురా
ఎన్ని కలలో నిజము చేసే
ఎన్నికలకే, మొక్కరా !

విలువకట్టగ రాని ఓటు - విలువ ఏమిటో తెలుసుకో
ఓటు ఎవరికి వేయవలెనో - ఉరుకు లాడక మెదలుకో

స్వ ప్రయోజన స్వార్థపరులకు
నీతినియమములేని ఖలులకు
వేసినట్టి ఓటు నిన్నే కాటు వేస్తుంది
ప్రజా స్వామ్యపు గుండె మీద వేటు వేస్తుంది -

ప్రజల కోసం ప్రాణమిచ్చే
పావనులకే ఓటు వేయుము!
నేరచరితలు లేని నిర్మల పారదర్శక జీవనులనే
ఆదరించి ఎన్ను కొనుడీ!

మానవీయ విలువలే తమ ప్రాణమనుకొను సజ్జనులకే
త్యాగమే తమ భోగమనుకొను సమ సమాజ భావకులకే
ఓటు వేయుము నీవు నమ్మిన దైవ పూజా పుష్పముల్లాల !

దిక్కులులేని వారి గొంతులు నొక్కినట్టి క్రూరులు
సత్యములను, శాసనాలను పావగొట్టే శూరులు
కండ బలమే దుండగాలకు అండగా గొను వీరులు
చేయు మాయో పాయములను చిత్తుగా ఓడించుము
చట్ట సభలో గట్టిగా చొరనీకు 'దుశ్శాసనులను.

సిమ్లానుభూతి

మరపు రాదు మరవలేను
మళ్ళీజన్మలోనైనా
సిమ్లాలో నే పొందిన
అమ్లాన రసానుభూతి.....

వెన్నెల మధుపానంలో
మిన్నంటిన తెలికొండలు
గుండెలపై తేలియాడు
కొందురు వనకాంతలు.....

ప్రేమికులను దీవించుచు
వేల్పులు చల్లెడి ముత్తెపు
కుప్పలవలె ఆసీమల
కురియు హిమపరాగము.....

చిరుగాలుల ప్రణయంలో
పరవశలై లాస్యమాడు
కోటి కోటి తరులతికలు
కుసుమ హస్తముద్రలతో.....

పూలతోడ విద్యుద్దీ
పాలతోడ పరమళించు
కొండలు – కావవి ప్రకృతి
గుండియలే అనిపించు.....

యువదంపతులకు స్వర్గం
నవతకు పెట్టని దుర్గం
రాగముగల ప్రతిమనిషికి
రసలోకానికి మార్గం.....

ఇహ పర సుందరి

నా రమ నీవే
నా ఉమ నీవే
నను నడిపించే
వాణివి నీవే -

నా వల పీవే
నా తల పీవే
నను పలికించే
నాదము నీవే -

నా స్థితి వీవే
నా గతి వీవే
నను మురిపించే
నవ రతి నీవే -

నా గత మీవే
ఆగత మీవే
నను వెలిగించే
ప్రస్తుత మీవే -

నా ఇహ మీవే
నా పర మీవే
నాలో నిండిన
జీవము నీవే -

నీవు - నేను

ఎందుకు ఈ "బాలుని" పై
ఇంతకోపము ?
ప్రేమ మీద మండి పడి
పెడతావా శాపము !

బుద్ధిని బాల్యం వీడని
వృద్ధుడ నేను
ద్వేషమును జయించలేని
దేవత నీవు - ఎందుకు ...

తల్లి కొరకు తల్లడిల్లు
తనయుడ నేను
కరుణను కడిగేసుకొనే
తరుణివినీవు - ఎందుకు ...

స్మృతులనైన బ్రతుకుమనే
మూర్ఖుడ నేను
పంతాలకు ప్రాణ మిచ్చు
ఇంతవి నీవు - ఎందుకు ...

త్యాగమే వాహమని నమ్మే
తత్వము నాది
సానుభూతి చంపుకున్న
స్వార్థము నీది - ఎందుకు ...

జన్మ జన్మలకు కలిసి
జీవించాలను కొని
ఈ జన్మే వలదన్న
ట్లెందుకు చేశావు - ఎందుకు ...

కళా విలాసిని

కళావిలాసిని మేలుకొన్నది
కలలో నా కలలో
కలలన్నీ వాస్తవమైనవి
నా కలలో ఆ కలలో -

ఆమె కళ్ళలో అందాలన్నీ
ఆమనులై విరిసినవి
ఆమె మోవిపై మురిపాలన్నీ
అమృతమై కురిసినవి -

అహోరాత్రములు ఆమె గుండెపై
గుడులై వెలిసినవి
నింగి నేలలు ఆమె నడుముపై
జడలై వ్రాలినవి -

కోటి రాగములు కోటి భావములు
కోమలిలై పోయినవి
అన్ని శక్తులు అన్ని యుక్తులు
ఆమే అయిపోయినవి -

చేతులెత్తి పూజింపబోవగా
చెదరిపోయినది ఆమె
ప్రణయ భావ
ప్రపత్తి చూపగా
ప్రసన్నమైనది ఆమె -

జాతి పిత

ఆరిపోవని వెలుగునిమ్మి
ఆరిపోయిన దీపికా !
వాడిపోవని పూలు పూచి
వీడిపోయిన వల్లికా !

పోరుబందరులోన నీవు
పుట్టినప్పటినుండి గాంధీ !
పోరు సల్పితివయ్యా భారత
పారతంత్ర్యము తీరుదాక -

మానవతకై నీవు నాటిన
మహిత సత్యాహింసవాటిక
కులమతత్త్వపు దానవత్వపు
క్రూరమృగముల పాలబడియెను -

సామభేదోపాయములచే
శత్రువుల జయింపవచ్చును
మిత్రరత్నములట్లు కులికే
శత్రువులను జయించు టెట్లు ?

అందరికి నీవన్న ప్రియమే
అందరికి నీవాక్కు లమృతమె
ఎంద రిల నీ సత్యమార్గము
నందు నడతురొ నీ వెరుగవే !

నీ స్మృతిప్రభ మాసిపోక
నీ శ్రుతి సుమాల్ వాడిపోక
జగతినే అభ్యుదయ శాంతి
జాహ్నవిగ నడపించుగాక !

సమతా వాణి !

లేదురా, లేదురా, లేదురా !
కులానికి అర్థం లేదురా
లేదురా లేదురా లేదురా
మనిషికి మనిషికి తేడా లేదురా !

పుట్టిన తీరందరిదీ ఒకటేరా
గిట్టిన వారందరి దారొకటేరా
చాతుర్వర్ణాలు కులాలు
స్వార్థపరులు కల్పించినవేరా !

భరతసమాజం ముక్కలుచేశారు
పాలకడలిలో విషం పోశారు
లెక్కలేని కులాల వలవేశారు
దిక్కులేని పక్షులుగా చేశారు -

మనజాతి చేవను
చంపిందిరా కులం
మనచరితను మలినం
చేసిందిరా కులం
మనసమాజ దురాచార కారణం కులం
తరతరాల దరిద్రాల కారణం కులం -

ప్రేమకు ఆదర్శం కులం కాదురా
మైత్రికి ఆధారం మతం కాదురా
కులాతీత మతాతీత వివాహాల పునాదిపై
భావిభారత సమైక్య భవనం నిర్మించరా !

పూవులైన పూవులు

ఏవీ! ఈ పూవులన్నీ
ఏమై పోతున్నాయి ?
పూలా! అమ్మాయిల
జడపూలై పోతున్నాయి....

ఏరీ! అమ్మాయిలంద
రేమై పోతున్నారు ?
అమ్మాయిలు అబ్బాయిల
అండ చేరుతున్నారు....

ఏరీ! అబ్బాయిలంద
రేమై పోతున్నారు ?
అబ్బాయిలు సైనికులై
అనికి సాగుతున్నారు....

ఏరీ! సైనికులందరు
ఏమై పోతున్నారు
సైనికులా చచ్చిపోయి
సమాధులౌతున్నారు....

ఏవీ! సమాధులన్నీ
ఏమై పోతున్నాయి ?
పుణ్యమా సమాధులన్నీ
పూలై పోతున్నాయి....

ఏవీ! ఈపూవులన్నీ ఏమై పోతున్నాయి ?....

(ఒక అమెరికన్ జానపదగేయం కలిగిన అనుభూతితో. . .)

సహన సంస్కృతి

భారతీయుడౌటకన్న
భాగ్య మేదిరా ?
స్వాతంత్ర్యం కన్న మిన్న
స్వర్గ మేదిరా ?

ఈశుడు వెలసిన హిమగిరి
ఎవరి కున్నది ?
మనిషే దేవుడని నమ్మ
మనకు ఉన్నది -

ఆరిపోని గంగాఝరి
పారునెక్కడ ?
భూనభాలు సంగమించి
పోవు నిక్కడ -

వేల ఏండ్ల చరిత్ర ఏ
నేలకున్నది ?
కాలాంబుధి తరచిన
వేదాల కున్నది -

సకలలోకశాంతి కోరు
జాతి ఎవరిది ?
సహనము సంస్కృతియైన
సద్గుణులది మనది -
సృష్టి ఎల్ల అందరిదను
దృష్టి ఉన్న మనది -

బాలల దేశం

బాలలారా! ఏలండీ
భారతదేశం !
అణువణువున వెలగాలి
మీ దరహాసం -

ద్వేషవిషం పొంగించే
పెద్దలకన్న
ప్రేమరసం కురిపించే
పిన్నలై మిన్న -

మాయలు మోసాలులేని
మార్గం మీది
స్వార్థం సమరం కోరని
సత్యం మీది -

అనుభవం లేదు మీకు
ఔను నిజమే
దోపిడీలు దుండగాలు
పాపాలుచేయుటలో
అనుభవం లేదు మీకు
ఔను నిజమే -

ఆనందం పంచుటలో
అనురాగం పెంచుటలో
ఆరాటంకలమీరే
అవనిని పాలించండి
బాలలాన ఏలండీ
భారతదేశం . . .

కోరికల కోకిలలు

కోరికలు కోకిలలై
కుహూ కుహూ అంటున్నవి
కొండ కోనల్లో
నాగుండె మావుల్లో
ఈ చైత్రోదయవేళ –

ఆశలు కుసుమాలై
ఆవులిస్తున్నవి
చెట్టు చెట్టుపై
నా కనుల గట్టుపై
ఈ వసంతాగమవేళ –

కలలు రామచిలుకలై
కలకలమని పాడేను
విసినవీధిలో
నా వీనులగనిలో
నవ వర్షారంభవేళ –

బ్రతుకే పంచాంగమై
భావిని భావిస్తోంది
ఊరిమూల గుడిలో
నా ఊహల బడిలో
ఈ ఉగాది ఉదయవేళ –

గోవిందునికి విందు

ఏడుకొండలమీద
ఏడాది పొడవునా
విరిసే పర్వాల కన
విచ్చేసినది ఉగాది -

కొండ కోనలనిండా
కోహమని సోహమని
కొసరిపాడే క్రొత్త
కోకిలము వచ్చినది -

ఆర్తి శిశిరహతులకు
అలిపిరి జీవులకు
అభయ విభవము లిచ్చే
ఆమని వచ్చినది
సప్తగిరిశిఖరాల దీప్తికేతనమెత్తి
అక్షయానంద బృందావని వచ్చినది.....

చెట్టు చేమలుకూడ
శ్రీకారములు చుట్ట
రాలురప్పలుకూడ
పూలగొడుగులు పట్ట
వరదాన వినోదునికి తిరుమల గోవిందునికి
వసంతోత్సవము జరుప వచ్చినది ఉగాది -

దేశ భక్తి

నాదే నాదే భారతదేశం
నావే నాదేశం
మోదంలోనూ
ఖేదంలోనూ
నాదే ఈదేశం !

నారక్తంలో, నా నాడుల్లో
నాదం నాదేశం
నాకన్నుల్లో, నాడెందంలో
వెలుతున్న ఈదేశం -

కాశ్మీరంలో కలలే పూలై
పరమిళించునది నాదేశం
కదలి కెరటముల క్రాంతిపాటలో
పరవశించునది ఈదేశం -

గంగాఝురిలో గోదావరిలో
పొంగే చేతన ఈదేశం
ఢిల్లికి పల్లెకు చల్లని నెయ్యం
నెరపే తల్లే నాదేశం -

సద్గతి వేదం సమతావాదం
సంస్కృతియైనది ఈదేశం
మనిషిని దేవుని ఒకటిగ మలిచే
భూతలస్వర్గం నాదేశం -

చంద్ర జాలం

సూర్యుణ్ణీ చంద్రుడు
చుట్టేసినాడు
గగనక్రీడల ప్రైజు
కొట్టేసినాడు -

నన్ను మించినవాడు
మిన్నులో లేడని
విర్రవీగే రవిని
పట్టేసినాడు -

మట్టిలో పుట్టిన
వట్టిసోమరి శశి
అదను కనిపెట్టేసి
ఆదిత్యునే మ్రింగె -

పొట్టి సోముని బుర్ర
గట్టిదే యని మెచ్చి
పగలె చుక్కలు లేచి
పరవళ్ళు త్రొక్కినవి -

లోకబాంధవుడు ఓడి
చీకాకు పడుతుంటె
చూడతగదని నరుల
వేడుకొనె భూమాత -

(సంపూర్ణ సూర్యగ్రహణ చిత్రం)

తెలుగు వీణలు

నా తెలుగు వెలుగు వీణలుమీటి పాడెద
నా తెలుగుజాతి ఉన్నతిగీతి పాడెద !

వాడవాడల చెలిమి
మేడలను కట్టి
తెలుగుతల్లికి భావ
దీపాలు పెట్టి
నా తెలుగు వెలుగు వీణలు మీటి పాడెద....

నిన్న మొన్నటి స్మృతులు
నేటి అనుభూతులు
రేపటి మసకకలలు
నే పాటలుగ అల్లి
నా తెలుగు వెలుగు వీణలు మీటి పాడెద....

ఆనందముల తేలి
ఆవేదనల సోలి
ప్రణయ గీతులు కొన్ని
ప్రగతి పాటలు కొన్ని .
నా తెలుగు వెలుగు వీణలు మీటి పాడెద.....

లోకాన చైతన్య
రేఖలే కురియగా
శైశిరము లేని
వాసంతాలు విరియగా
నా తెలుగు వెలుగువీణలు మీటి పాడెద.....

నాట్య సుందరీ !

భారతి, అరభటి
సాత్వతి, శైశికి
నాలుగు మోముల
నాట్య సుందరీ -

నాట్య వృత్తులకు
నవ జీవన ఝరి
అభినయ కళకే
కైలాస గిరి
అందుకొరికె, నీ
వందుకొనము, అభినందన మంజరి !

హస్త సముద్రలు
నృత్య జగతికే
అభయముద్రలు
విభవ భద్రతలు
అందుకొరకె నీ
వందుకొనుము అభిమానాంజలి !

శ్రుతిలయ యుత నీ
జతుల విలాసం
ప్రకృతి ఒడిని
వాడని మధుమాసం
అందుకొరకె నీ
వందుకొనుము మా పులికిత హాసం -

సుషమ కుసుమవనిలో

సుషమ కుసుమ వనిలో
రసధుని నై పోనా
తరుణ భావ సాగరాన
తరంగమై పోనా -

పూచిన ప్రతి పూవులో
తోచును ఆనంద రోచి
పరవశించు గాలిలో
పరిమళించు ఆత్మీయత -

చిరు నగవే చేలముగా
స్థిర చిత్తమె శీలముగా
పరసుఖమే భాగ్యముగా
బ్రతుకే పూలకు నమస్సు -

ఓరిమి, కూరిమి పంచే
ఉద్యానమె నా కోట
విహగాలకు పాట నేర్పు
విరుల తోట నా బాట -

రావే చెలి ! నా జీవన
ప్రణయా రామమమై
పాడవే ! నా భావ
పారిజాత విటపినై -

నెదరులాండులో

నెదరులాండులో నేడు
నిదుర లేచినవి పూలు
నిదురలేచి నిదురలేపె
ఎద ఎదలో పరిమళాలు –

తొలి వలపుల ట్యూలిప్ పూలు
పలు వన్నెల గులాబీలు
రూపవతులు డ్యాపడీలు
దీపించె వసంతవేళ –

పూబోడుల మధురోహాల
పులకరించె మట్టినేల
కైపెక్కి పురాలు తేలె
కార్నివాలు సంబరాల –

కోమల 'సుమబాల' లంత
'కుకెన్ హాపు' లో కూడిరి
పూవిల్తుల మతివో
నానావిధ నాట్యాలాడిరి –

తీగెల నగవులు పూవులు
పూవుల వలపులు తావులు
పూవులు తావులు నీవో
జీవితవని నాది సఖీ !
చిరవసంతహాసముఖీ !

అనుబంధాలు

మట్టి లేనిది చెట్టు లేదు
చెట్టుమాత్రం మట్టి కాదు
చెట్టుకూ మట్టికీ మధ్య
జీవ బంధం తెలిసికో !

నింగి లేక నేల లేదు
నేలమాత్రం నింగి కాదు
నింగి నేలల కలిపి నిలిచే
నిచ్చెనేదో తెలిసికో !

పూవు లేక తావి లేదు
తావిమాత్రం పూవు కాదు
పూవు తావులు కూడి పాడే
భావమేదో తెలిసికో !

నిప్పు లేక నీరు లేదు
నీరుమాత్రం నిప్పు కాదు
నీటి కడుపున నిదురపోయే
నిప్పు మర్మల తెలిసికో !

జననముంటే మరణమున్నది
మరణముంటే జననమున్నది
జనన మరణము లేని దేగతి
జన్మమొందినా తెలిసికో !

ధర్మ మర్మం

గాలికి వీచుట ధర్మం
ఏరుకు పారుట ధర్మం
పక్షికి ఎగురుట - పాముకు ప్రాకుట
ప్రకృతి సిద్ధమౌ ధర్మం -

మబ్బుకు కురియుట ధర్మం
మంచుకు కరుగుట ధర్మం
నెమిలికి ఆడుట
పికముకు పాడుట
ఏనాటికినీ ధర్మం -

పూవులు వాడుట ధర్మం
నీవూ నేనూ కూడుట ధర్మం
చెలికాడా నీ శక్తి రహస్యం
చెప్పుటయే నా ధర్మం -

నాలో దాగిన అహంభావము
అణచివేయుటే నీ ధర్మం
నీలో పెరిగే ముభావము
తొలగించుట నా ధర్మం -

కలలో కూడా నీ కౌగిటిలో
కరిగిపోవుటే నా ధర్మం
నా కలలను వాస్తవమొనరించే
కళా విలాసమె నీ ధర్మం -

స్వేచ్ఛాగానం

గాలిలో ఎగిరేటి పక్షిని
పంజరంలో త్రోసినారా !
కదలిలో తిరుగాడు చేపను
కడవలో పడవేసినారా !

కొదవలిని ఝుళిపించి ఎవ్వరు
కొమ్మలను పూయించగలరు?
నెమిలితో, భయపెట్టి ఎవ్వరు
నర్తనం చేయించగలరు ?

రాయిరప్పలు అడ్డుకున్నా
కొండకోనలు కోపగించిన
గుండె పగిలే ఎండ తగిలిన
బ్రతుకునే శ్రుతిచేసి పాడె
ఏరు ఆపునె ఎదదపాట !

పదవులెన్ని పట్టి ఇచ్చిన
ముదుపులెన్ని ముట్ట చెప్పిన
ఎన్ని ఆశల ఎరలు చూపిన
దేశభక్తుడు త్యాగశక్తుడు
శత్రువులతో చేయి కలుపునె
కన్నతల్లికి చిచ్చు పెట్టునె !

సమతా సంస్కృతి

భారతదేశం బంగరు భూమి
వీరులు, ధీరులు వెలసిన భూమి -

గంగా యమునా గానంలో
పొంగులెత్తిన రస పిపాసిని
గోదావరిలో కృష్ణానదిలో
మహానది కావేరీ హృదిలో
నాట్యాలాడే నాదోపాసిని -

తూరుపు పడమర కనుములనుండి
పారావారాలను తిలకించి
శీతాచల శిఖంపై నుండి
సేతువు శోభను గని పులకించి
పరవశించెడి పవిత్ర నేత్రి -

అంబలాను, అగర్తలాను
ఆత్మీయతతో అల్లినవల్లి
ఢిల్లికి పల్లె పల్లెకు మధ్య
ఎల్లలు లేని నెయ్యము నెరిపే
చల్లని సమతా సంస్కృతి తల్లి -

దేశభక్తిని త్యాగ శక్తిని
జాతి చేతనంలో పండించి
కుల మతాలకు, పిడివాదాలకు
మానవతా సారం బోధించి
ఆనందించే పరమపావని -